వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 85 విశాఖపట్నం, 07 జనవరి 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

## ఆర్గానిక్ ఆహార ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్: గవర్నర్ హరిబాబు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆర్గానిక్ ఆహార ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉందని, ఆర్గానిక్ ఉత్పత్తులపై ప్రజల్లో అవగాహన కల్పించాలని మిజోరం రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. స్థానిక గాదిరాజు ప్యాలెస్ లో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు జరిగే ఆర్గానిక్ మేళాకు ముఖ్యఅతిథిగా హాజరైన గవర్నర్ హరిబాబు మాట్లాడుతూ ప్రకృతి, గో ఆధారిత వ్యవసాయం గురించి రైతుల్లో అవగాహన కల్పించడం ఎంతైనా అవసరం ఉందని అన్నారు. ఎరువులు, క్రిమిసంహారక మందులు అవసరం లేకుండా కేవలం గో పేడతో పంటలు పండించడం ద్వారా అనారోగ్యాల బారిన పడకుండా ఉంటామని అన్నారు. గతంలో మిద్దె వ్యవసాయం జరిగేదని, దీనిపై కూడా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన కోరారు. వ్యర్థాలను ఎరువులుగా మార్చి పంటలు పండించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఐక్య రాజ్యసమితి ఈ సంవత్సరాన్ని మిల్లెట్ ఇయర్ గా ప్రకటించడం ముదావహమని అన్నారు.రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు ఇక్కడ నిర్వహించిన ఆర్గానిక్ మేళా విజయవంతం కావడంతో ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించడం సంతోషకరమని అన్నారు. కోవిడ్ అనారోగ్య సమస్యలను ఆర్గానిక్ పదార్థాలతో అధిగమించగలుగుతున్నామని చెప్పారు.

(మిగతా 2లో)

## వైద్యరంగంలో మెరుగైన నైపుణ్యత అభివృద్ధికి గ్లోబల్ హెల్త్ సమ్మిట్ దోహదం చేస్తుంది




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైద్యరంగంలో మెరుగైన నైపుణ్యత అభివృద్ధికి గ్లోబల్ హెల్త్ సమ్మిట్ ఎంతగానో దోహదం చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య శాఖా మరియు జిల్లా ఇంచార్జి మంత్రి విడదల రజని అన్నారు. శుక్రవారం ఉదయం నోవొటెల్ హోటల్ నందు భారతీయ సంతతికి చెందిన అమెరికన్ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 16వ గ్లోబల్ హెల్త్ సమ్మిట్ ను మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంతతికి చెందిన అమెరికన్ వైద్యుల సంఘం (ఎఎపిఐ) 16వ గ్లోబల్ హెల్త్ సమ్మిట్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ , విశాఖపట్నంలో ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో వైద్య రంగంలో ఈ ప్రభుత్వం చేస్తున్న కృషికి నిదర్శనమన్నారు. శాస్త్రీయ పరిశోధన ద్వారా రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు దోహదం చేస్తుందని తెలిపారు . వైద్యుల సేవా దృక్పథం , అంకితభావం దేశ , ప్రపంచ అభివృద్ధికి పడుతుందని అన్నారు . ఈ ప్రభుత్వం ఆరోగ్య రంగంలో ఉత్తమ పాలసీలు అమలు చేస్తుందని అన్నారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్రియాశీలక నాయకుడు , ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైద్యరంగంలో ఉత్తర సేవల కొరకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు . ఆంధ్రప్రదేశ్ లో గతంలో ఎన్నడూ లేని విధంగా వైద్య ఆరోగ్య రంగంలో నాడు నేడు కార్యక్రమం ద్వారా 16 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు . 10,032 వైయస్సార్ విలేజ్ క్లినిక్లు , 1142 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు 560 పట్టణ ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పడం జరిగిందని అన్నారు . టెలి మెడిసిన్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్ర భాగాన ఉందని తెలిపారు . ప్రతిరోజు 66 వేల టెలి కన్సల్టేషన్ కాల్స్ ద్వారా సేవలు అందించడం జరుగుతుందని అన్నారు . ఈ విధంగా ఇప్పటి వరకు మొత్తం 2.65 కోట్ల టెలి మెడిసిన్ కాల్స్ సేవలు అందించడం జరిగింది అని తెలిపారు . ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం దేశంలో మొట్ట మొదటి సారిగా ఆంధ్రప్రదేశ్లో అమలు చేయడం జరుగుతుందని వెల్లడించారు . అదే విధంగా వైద్య సేవలో మరో ముందడుగు వేసి మొత్తం 17 మెడికల్ కాలేజీలకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు .మౌలిక సదుపాయాల తో పాటు గతంలో లేని విధంగా సిబ్బంది సుమారు 48000 మందిని వివిధ రకాల కేటగిరిలో భర్తీ చేయడం జరిగిందని తెలిపారు . 3.5 కోట్ల హెల్త్ ఐడి లు రూపొందించి దేశంలోనే ముందున్నామని తెలిపారు . ఆంధ్రప్రదేశ్లో వైద్య సేవలకు కృషిగాను 8 జాతీయ అవార్డులు , రెండు అంతర్జాతీయ అవార్డులు అందుకోవడం జరిగిందని అన్నారు . సుమారు పది సంవత్సరాల క్రితం ప్రారంభించిన వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్యక్రమం ఇప్పుడు దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని తెలిపారు . ఈ పథకం ద్వారా రాష్ట్రంలో సుమారు 85 శాతం ప్రజలకు ఆరోగ్య సేవలు అందుతున్నాయని తెలిపారు.

జిల్లా కలెక్టర్ డా.ఎ .మల్లికార్జున మాట్లాడుతూ విశాఖలో ఈ కార్యక్రమం ఏర్పాటు

(మిగతా 2లో)

## ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చేందుకు కూడా సిద్ధమే : బాబు

**చిత్తూరు:** జిల్లాలోని గుడిపల్లిలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. మూడో రోజు పర్యటనలో భాగంగా గుడిపల్లి చేరుకున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి ని పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల ఆంక్షలకు నిరసనగా చంద్రబాబు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. పార్టీ కార్యాలయానికి వెళ్లేందుకు టీడీపీ అధినేత యత్నించగా.. పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ప్రచార రథం అప్పగించాలంటూ టీడీపీ అధినేత డిమాండ్ చేశారు. గుడిపల్లిలో భారీగా పోలీసులు మోహరించారు.పోలీసుల తీరుపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తన సమావేశం జరుగకుండా పోలీసులు అడ్డుకుంటున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి అరాచకాలకు తావులదేన్నారు. టీడీపీ కార్యకర్తలు రాకుండా బారికేడ్లు పెడతారా అంటూ మండిపడ్డారు. మూడు రోజులుగా పోలీసుల అరాచకాలను చూస్తున్నామన్నారు. బానిసలుగా బతకద్దని పోలీసులకు సూచించారు. ఇష్టానుసారం ప్రవర్తిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. "నన్ను పంపేయాలని చూస్తే మిమ్మల్నే పంపిస్తా" అని అన్నారు. ప్రజలు తిరగబడే పరిస్థితి తెచ్చుకోవద్దన్నారు. వైసీపీ నేతల ర్యాలీలు చేస్తున్నారని.. వారికో రూలు...తమకో రూలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీకి తొత్తులుగా వ్యవహరించే పోలీసులపై ప్రజలు ఉమ్మేస్తారన్నారు. "నా నియోజకవర్గంలోనూ నేను పర్యటించకూడదా?. నా ప్రజలను కలిసేందుకు నాకు హక్కు లేదా?. ఏపీలో సైకోరెడ్డి పాలన కొనసాగుతోంది. ప్రజాహితం కోసమే నా పోరాటం. ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చేందుకు కూడా సిద్ధమే" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## రాజశ్యామల యాగానికి హర్యానా సీఎంకు విశాఖ శారదాపీఠం ఆహ్వానం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి శుక్రవారం హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను కలిసారు. ఢిల్లీ శివారు గుర్గావ్ లో పీడబ్ల్యూడీ బంగ్లాకు వెళ్ళి విశాఖ శ్రీ శారదాపీఠం వార్షికోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసారు. వార్షికోత్సవాల సందర్భంగా రాజశ్యామల యాగం నిర్వహిస్తున్నామని తెలిపారు. యాగంలో రాజశ్యామల అమ్మవారి మూల మంత్రాలతో లక్ష సార్లు హవనం జరుగుతుందని వివరించారు. ఉత్సవాలలో పాల్గొని రాజశ్యామల అమ్మవారి అనుగ్రహం, పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సులు పొందాలని అన్నారు. అలాగే హర్యానాలో కురుక్షేత్ర వద్ద

(మిగతా 2లో)

## గ్రాడ్యుయేట్ ఓటర్ల సవరణకు గడువు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పట్టభద్రుల శాసనమండలి ఓటరు నమోదుకు సంబంధించి వ్యక్తిగత క్లెయిములు, ముసాయిదా జాబితాపై అభ్యంతరాలను నోటిఫికేషన్ వచ్చే 10 రోజుల ముందు వరకు స్వీకరించవచ్చునని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన కలక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఆన్లైన్ లో వచ్చు దరఖాస్తులను ఎప్పటికప్పుడు బి.యల్.ఓ ల ద్వారా పరిశీలించి నమోదు చేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎటువంటి సందేహాలు ఉన్నా లిఖిత పూర్వకంగా ఈ కార్యాలయానికి తెలియజేసినట్లయితే పరిశీలించడం జరుగుతుందన్నారు. వాలంటీర్లు ఓటర్లు నమోదు ప్రక్రియలో పాల్గొనరాదని, వారు పాల్గొన్నట్లు ఫిర్యాదులు అందితే విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు .అనంతరం పార్టీల ప్రతినిధుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశంలోని దక్షిణాది చివరన ఉన్న ఇందిరా పాయింట్ వద్ద రక్షణ మంత్రి రాజ్‌నాథ్



**విజయవాడ, (పీఐబీ):** అండమాన్ & నికోబార్ దీవులకు తన రెండు రోజుల పర్యటన చివరి రోజున రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జనవరి 06, 2023న దేశంలోని దక్షిణాది కొనగా చెప్పబడే ఇందిరా పాయింట్‌ని సందర్శించారు. ఆయన వెంట కమాండర్-ఇన్-చీఫ్ అండమాన్ అండ్ నికోబార్ కమాండ్ (సిన్కాన్) లెఫ్టినెంట్ జనరల్ అజయ్ సింగ్ ఉన్నారు. ఈ సందర్భంగా శ్రీ రాజ్‌నాథ్ సింగ్ రక్షణ సన్నద్ధతను సమీక్షించారు. ఈ ప్రాంతంలో జాతీయ ప్రయోజనాలను పరిరక్షించడాన్ని కొనసాగించాలంటూ మంత్రి దళాలను ప్రోత్సహించారు. ఇందిరా పాయింట్ గ్రేట్ ఛానల్ వెంబడి ఉంది, దీనిని ప్రముఖంగా 'సిక్స్ డిగ్రీ ఛానల్' అని పిలుస్తారు, ఇది అంతర్జాతీయ ట్రాఫిక్‌కు ప్రధాన షిప్పింగ్ లేన్. సాయుధ దళాల బలమైన ఉనికి ఈ ప్రాంతంలో నికర భద్రతా ప్రదాతగా తన బాధ్యతను మరింత మెరుగ్గా నిర్వహించడానికి భారతదేశాన్ని సన్నద్ధం చేస్తుంది. మార్గ మధ్యలో రక్షణ మంత్రి కార్ నికోబార్ ద్వీపం మరియు క్యాంప్‌బెల్ బే వద్ద ఆగారు, అక్కడ క్షేత్ర స్థాయి పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. రక్షణ మంత్రి ఇక్కడ అండమాన్ మరియు నికోబార్ కమాండ్‌లోని జాయింట్ సర్వీసెస్ ట్రూప్‌లతో కూడా సంభాషించారు. సాటిలేని ధైర్యసాహసాలు మరియు నిబద్ధతతో దేశానికి సేవ చేస్తున్నందుకు వారిని ప్రశంసించారు. రక్షా మంత్రికి సదరన్ గ్రూప్ ఆఫ్ అండమాన్ మరియు నికోబార్ దీవుల భూభాగం గురించి బాగా తెలుసుకున్నారు.

(మిగతా 2లో)

హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు



శ్రీ కె.వి.రమణారావు గారు
వర్కింగ్ ప్రెసిడెంట్
ఆలిండియా రిటైర్డ్ రైల్వే మెన్స్ ఫెడరేషన్
శ్రీ రమణారావు గారికి 93వ జన్మదిన శుభాకాంక్షలు
ఇట్లు
సూరంపూడి వీరభద్రరావు
(సంపాదకులు, విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక)
కన్నెపల్లి వెంకటేశ్వర శర్మ (కుమారుడు)
(బ్యూరో చీఫ్, విశాఖ సమాచారమ్ హిందీ మాస పత్రిక)
శ్రీ రాఘవేంద్ర మిశ్రా
(వర్కింగ్ ఎడిటర్), విశాఖ సమాచారమ్ హిందీ మాస పత్రిక
1947లో భారతీయ రైల్వేలో గుమాస్తాగా జీవితం ప్రారంభించి 1987 జూలై 1న చీఫ్ ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పదవీ విరమణ చేశారు. ప్రస్తుతం రిటైర్డ్ రైల్వే ఉద్యోగుల సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఖర్గపూర్‌లో సేవలు అందిస్తున్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఆర్గానిక్ ఆహార ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్: గవర్నర్ హరిబాబు

వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు వస్తున్నాయని, కానీ ఎరువులు, క్రిమిసంహార మందులు లేకుండా పూర్వపు పద్ధతుల్లోనే వ్యవసాయం చేస్తే పోషకాలతో కూడిన ఆహారం అందుబాటులోకి వస్తుందని, తద్వారా మనుషుల జీవన ప్రమాణం పెరుగుతుందని మంత్రి అమర్నాథ్ అన్నారు. ప్రకృతి, గో ఆధారిత వ్యవసాయానికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం ఉంటుందని అమర్నాథ్ చెప్పారు.

ఈ సందర్భంగా మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను గవర్నర్ హరిబాబు మంత్రి గుడివాడ అమర్నాథ్ పరిశీలించారు.

### వైద్యరంగంలో మెరుగైన నైపుణ్యత అభివృద్ధికి గ్లోబల్ హెల్త్ సమ్మిట్ దోహదం చేస్తుంది

చేయడం ఎంతో ఆనందదాయకమని అన్నారు . వైద్య రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపారు . జిల్లాలో 33 పెద్ద ఆసుపత్రులు ఉన్నాయని తెలిపారు. ఈ సమ్మిట్ చాలా రంగాలలో మెడికల్ రంగానికి నూతన విధానాలకు , ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు శ్రీకారం చుడతాయని తెలిపారు.

డా. రవి కొల్లి , ప్రెసిడెంట్ ఎ ఎ పి ఐ మాట్లాడుతూ తెలుగువాడిగా నేను ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం ఎంతగానో ఆనందంగా ఉందని అన్నారు. అమెరికా నుండి కనీసం 100 మంది ప్రతినిధులతో ప్రపంచం నలుమూలల నుండి 350 మంది వైద్యులు ఈ శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతున్నారని పేర్కొన్నారు . మానసిక ఆరోగ్యం అవగాహన, ఆత్మహత్యల నివారణ,మాతాశిశు మరణాలు, పోషకాహారం వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి, మా నిరంతర వైద్య విద్యా కార్యక్రమం మరియు శిఖరాగ్ర సదస్సులో నిర్వహించబడిన వివిధ ఫోరమ్లలో ఆరోగ్య సంరక్షణ సమస్యలను సమగ్రంగా చర్చించడం జరుగుతుందన్నారు. క్యాన్సర్ నివారణ, చికిత్స, మరియు ప్రపంచవ్యాప్తంగా సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ పంపిణీలో దాని పాత్ర మరియు గ్రామీణ ఆరోగ్య కార్యక్రమాలు, %హ్పా% టీకా కార్యక్రమం, వైద్య విద్య సంస్కరణలు, కార్డియాక్ పునరుజ్జీవన కార్యక్రమాలు మొదలైన వాటి గురించి కూడా ఈ సమ్మిట్ లో చర్చలు జరుగుతాయని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ కార్యక్రమంలో పలు వైద్య రంగానికి చెందిన సమస్యలపై చర్చా వేదిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ముందుగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని 16వ గ్లోబల్ హెల్త్ సమ్మిట్ పై ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు .

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్, డా. సౌమ్య స్వామినాథన్ ఎండి , ఎఫ్ ఐ ఎ పి, జిఎస్ నవీన్ కుమార్ , సెక్రటరీ వైద్య ఆరోగ్య శాఖ , జె . నివాస్ , ఎండి , నేషనల్ హెల్త్ మిషన్ , డా అభిజత్ శేత్ , ప్రెసిడెంట్ , ఎన్ బి ఇ , పలువురు భారతీయ సంతతి అమెరికా వైద్యులు , దేశంలో వివిధ రాష్ట్రాల నుండి ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు .

### రాజశ్యామల యాగానికి హర్యానా సీఎంకు విశాఖ శారదాపీఠం ఆహ్వానం

గుంతిధామ్ లో ఫిబ్రవరి 11 నుండి 16 రోజులపాటు లక్ష చండీ యాగం నిర్వహిస్తున్నట్లు వివరించారు. విశాఖ శ్రీ శారదాపీఠం ఆధ్వర్యంలో సాగే యాగంలో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షాలు పొందాలని, యాగ నిర్వహణకు సహకరించాలని హర్యానా సీఎం ఖట్టర్ ను కోరారు.

### దేశంలోని దక్షిణాది చివరన ఉన్న ఇందిరా పాయింట్ వద్ద రక్షణ మంత్రి రాజ్‌నాథ్

అతను ఐఎన్ఎస్ బాజ్‌ను సందర్శించి, సైనికులతో సంభాషించారు. రక్షణ మంత్రి పోర్ట్ బ్లెయిర్‌లోని అండమాన్ & నికోబార్ కమాండ్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ కమాండ్ యొక్క కార్యాచరణ సంసిద్ధతను మరియు కార్యాచరణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధిని గురించి సమీక్షించారు. జనవరి 2019 తర్వాత ఇందిరా పాయింట్‌కి రక్షా మంత్రి రావడం ఇదే తొలిసారి. ఈ సుదూర ద్వీపాలు ఇండో-పసిఫిక్‌కు సమీపంలో ఉన్న దృష్ట్యా వ్యూహాత్మక సిగ్నలింగ్‌తో పాటు, ఏ&ఎన్ కమాండ్‌ను రక్షణ మంత్రి పర్యటన సుదూర మరియు మారుమూల ద్వీపాలలో మోహరించిన దళాలకు ప్రేరణ కలిపించింది. ఏ&ఎన్ కమాండ్ 21 ఏళ్ల విజయవంతమైన ఇంటిగ్రేటెడ్ థియేటర్ కమాండ్ అని పేర్కొనడం సముచితం, ఇది ఇప్పుడు జాతీయ స్థాయిలో ప్రణాళిక చేయబడింది.

## ఘనంగా వరాహలక్ష్మీ నృసింహస్వామి ఊరేగింపు



సింహాచలం, (విశాఖ సమాచారమ్): శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం లో వైకుంఠ ఏకాదశి పర్వదినాన ప్రారంభమైన వార్షిక రాపత్తు ఉత్సవాలలో భాగంగా 6-1-2023 ఐదవ రోజు శ్రీ వరాహలక్ష్మీనృసింహుడు వామనావతారం , అలంకరణలో శ్రీ స్వామివారు భక్తులకు దర్శనమిచ్చాడు. అలంకరణలో స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని అలంకరించారు. స్థానాచార్యులు టీపీ రాజగోపాల్ సారథ్యంలో ప్రత్యేక పల్లకిలో బేడా మండప ప్రదక్షిణం, అనంతరం మాడవీధుల్లో తిరువీధి నిర్వహించారు.

## బడ్జెట్‌లో ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో ముఖ్యమైన మార్పులు?




న్యూఢిల్లీ: రెండేళ్లక్రితం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పన్నుల విధానానికి రానున్న బడ్జెట్-2023లో కొన్ని కీలక మార్పులు జరిగే సూచనలున్నాయి. కొత్త విధానంలో పన్ను రేట్లు తక్కువగానే ఉన్నప్పటికీ 80సీ, 80డీ, 80జీ, 80టీటీఏ వంటి సెక్షన్ల కింద దాదాపు 70 మినహాయింపులను పొందే అవకాశం కొత్త విధానంలో లేదు. ఈ కారణంతోనే వేతనజీవుల్లో ఎక్కువమంది పాత విధానంవైపే మొగ్గుచూపుతున్నారు. మరోవైపు వార్షికాదాయం రూ.10 లక్షలు పైబడిన చెల్లింపుదార్లు కూడా పాత విధానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. బేసిన్ మినహాయింపులేమీ లేకపోయినప్పటికీ.. రూ.50 వేల స్టాండర్డ్ డిడక్షన్ ఉండడమే కారణంగా ఉంది. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని నూతన ట్యాక్స్ విధానానికి ఊతమివ్వడమే లక్ష్యంగా బడ్జెట్ 2023లో కొన్ని మార్పులు చేయాలని ప్రభుత్వం యోచిస్తోందని సమాచారం.

**వేతన జీవులే టార్గెట్!**

ఈ ప్రయత్నంలో భాగంగా బడ్జెట్2023లో కొత్తగా మినహాయింపులేమీ జోడించకపోయినప్పటికీ.. వేతన ఆధారిత చెల్లింపుదారులు కొత్త విధానం వైపు మొగ్గుచూపేలా ఊతమివ్వాలని ప్రభుత్వం భావిస్తోందట. ఇందులో భాగంగా పాత పన్ను విధానంలో వేతనజీవులకు వర్తించే రూ.50 వేల మినహాయింపు ఉపశమనాన్ని కొత్త విధానంలోనూ ప్రవేశపెట్టాలని చూస్తోందట. తద్వారా వేతన జీవుల్లో నూతన విధానానికి ఆదరణ పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తున్నట్టు రిపోర్టులు పేర్కొంటున్నాయి.

పన్నురహిత ఆదాయ పరిమితి పెంపు!

నూతన ట్యాక్స్ విధానంలో పన్నురహిత ఆదాయ పరిమితిని కూడా పెంచవచ్చుననే ఊహాగానాలున్నాయి. ప్రస్తుతం గరిష్ఠ పరిమితి రూ.2.5 లక్షలు ఉండగా దీనిని రూ.5 లక్షల వరకు పెంచొచ్చనే రిపోర్టులు పేర్కొంటున్నాయి. తద్వారా మరింత మంది చెల్లింపుదార్లను కొత్త విధానంవైపు ఆకర్షించొచ్చని ప్రభుత్వం లెక్కలు వేస్తోంది.

పన్ను స్లాబులు పెంపు.. తక్కువ రేట్లు!

నూతన పన్ను విధానంలోని ట్యాక్స్ స్లాబ్స్ సంఖ్యను ప్రభుత్వం పెంచే అవకాశాలున్నాయి. ప్రస్తుతం రూ.2.5 లక్షలు - రూ.5 లక్షల ఆదాయంపై 5 శాతం ట్యాక్స్, రూ.5 లక్షలు - రూ.7.5 లక్షల ఆదాయంపై 10 శాతం ట్యాక్స్, ఇక రూ.7.5 లక్షల నుంచి రూ.10 లక్షల ఆదాయంపై 15 శాతం ట్యాక్స్, రూ.10 లక్షలు-రూ.12.5 లక్షలకు 20 శాతం, రూ.12.50 లక్షలు-రూ.15 లక్షల ఆదాయంపై 25 శాతం, రూ.15 లక్షలపైగా ఆదాయంపై 30 శాతంగా స్లాబు రేటులు ఉన్నాయి. ఈ స్లాబుల సంఖ్యను పెంచి రేట్లను కాస్తంత తగ్గించొచ్చనే అంచనాలున్నాయి. ఇలాంటి మార్పులు నూతన పన్ను విధానానికి ఊతమివ్వొచ్చని, చెల్లింపుదారుల్లో ఆదరణ మరింత పెరుగుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

## ఆంధ్రప్రదేశ్ వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చేందుకు ఈ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ ,వైద్య విద్య శాఖా మరియు జిల్లా ఇంచార్జి మంత్రి విడదల రజని అన్నారు . శుక్రవారం ఉదయం ఎ ఎం సి బాలుర హాస్టల్ సమీపంలో రూ. 73.92 కోట్లతో ఆంధ్ర మెడికల్ కాలేజ్ పీజీ విద్యార్థుల హాస్టల్ భవనాలకు మంత్రి శంకుస్థాపన చేసారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జి o5, జి o7 విధానంలో మొత్తం 298 గదులతో నిర్మాణం జరుగనున్నట్లు తెలిపారు . నిర్మాణం మరియు మౌలిక సదుపాయల కల్పనకు మొత్తం 153 కోట్లు వెచ్చించనున్నట్లు వెల్లడించారు . గతంలో వున్న 1045 సీట్లతో పాటు అదనంగా 631 సీట్లు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు . వైద్యరంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఈ ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు . జిల్లా కలెక్టర్ , స్థానిక ఎమ్మెల్యే చొరవతో కెజిహెచ్ లో సమూల మార్పులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు . నాడు నేడు ద్వారా కెజిహెచ్ ను రూ . 600 కోట్లతో నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. వైద్యులు అంకిత భావంతో పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని అన్నారు.

జిల్లా కలెక్టర్ డా. ఎ . మల్లికార్జున మాట్లాడుతూ ఈ భవనాల నిర్మాణం వలన అదనపు విద్యార్థులకు వసతి మరియు మెరుగైన సదుపాయాలు కలుగుతాయని పేర్కొన్నారు . ఎ ఎం సి హాస్టల్ భవనాలు త్వరిత గతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని అన్నారు .

ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కెజిహెచ్ అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయని కానీ ఈ ప్రభుత్వం మౌలిక సదుపాయాలతో బాటు వేల సంఖ్యలో వైద్య సిబ్బందిని కూడా నియమించారని పేర్కొన్నారు . పీజీ విద్యార్థుల సీట్లు పెంచినందుకు ధన్యవాదాలు తెలిపారు .

ఈ కార్యక్రమంలో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి , క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ జాన్ వెస్లీ, ఎ ఎం సి ప్రిన్సిపల్ బుచ్చిరాజు , కెజిహెచ్ సూపరింటెండెంట్ అశోక్ కుమార్ , ఏపీఎంఐపీ ఎస్ ఈ , ఈ ఈ, మెడికల్ ఎడ్యుకేషన్ ఎ డి రాఘవేంద్రరావు , స్థానిక వార్డ్ కార్పొరేటర్ నారాయణరావు, పలువురు వార్డు కార్పొరేటర్లు , వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## పాకిస్థాన్‌లో నిండుకున్న విదేశీ మారక నిల్వలు..



ఇస్లామాబాద్: ఆర్థిక సంక్షోభంతో పాకిస్థాన్‌లో పరిస్థితులు రోజురోజుకు దిగజారిపోతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే ప్రజలకు నిత్యావసరాలు అందించలేని దుస్థితిలో ఉన్న దాయాది దేశంలో విదేశీ మారక నిల్వలు వేగంగా క్షీణిస్తున్నాయని స్థానిక మీడియా వెల్లడించింది. పాకిస్థాన్ సెంట్రల్ బ్యాంకులో ఇవి ఎనిమిదేళ్ల కనిష్ఠానికి పడిపోయినట్లు తెలిపింది. ఆర్థిక వ్యవస్థ పతనం అంచుకు చేరుకుందనే భయా లు నెలకొన్న వేళ.. తాజా పరిస్థితులు పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టేందుకు పాకిస్థాన్ ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. ఉద్యోగుల జీతాలు, పౌరులకు అందించే సబ్సిడీ పథకాల్లో కోత, విద్యుత్ వినియోగంపై వంటి ఆంక్షలను కొంతకాలంగా అమలు చేస్తోంది. అయినా.. పరిస్థితులు కుదుటపడకపోగా.. రోజురోజుకు క్షీణిస్తున్నాయి! డిసెంబర్ 30, 2022 నాటికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ మారక నిల్వలు 5.5 బిలియన్ అమెరికన్ డాలర్లకు పడిపోయినట్లు పాక్ వార్తాపత్రిక 'ది డాన్' వెల్లడించింది. చివరి వారంలో కేవలం రుణాల చెల్లింపులకే 245 మిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు అంచనా.

గతేడాది(2022) జనవరిలో పాకిస్థాన్ విదేశీమారక నిల్వలు 16.6 బిలియన్ డాలర్లుగా ఉంది. ఏడాది చివరి నాటికి వచ్చేసరికి 11 బిలియన్ డాలర్లు క్షీణించి 5.6 బి.డాలర్లకు పడిపోయింది. ఇవి మూడు వారాల దిగుమతులకు మాత్రమే సరిపోతాయని అంచనా. వాణిజ్య బ్యాంకులతో కలిపి మొత్తంగా దేశంలో విదేశీ మారక నిల్వలు సుమారు 11.4 బిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. ఇలా భారీస్థాయిలో మారక నిల్వలు తరిగిపోతుండటంతో అమెరికన్ డాలర్‌తోపాటు ఇతర కరెన్సీలతో పాకిస్థాన్ కరెన్సీ విలువ కూడా పతనమవుతోంది. ఇదే సమయంలో మిత్రదేశాలు, అంతర్జాతీయ సంస్థల నుంచి ఆశించిన మేర సాయం అందకపోవడంతో విదేశీ రుణాలు చెల్లించేందుకు దాయాది దేశానికి కష్టంగా మారింది.

దివాలా అంచుకు చేరుకున్న ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకుగానూ అంతర్జాతీయ సంస్థలు, విదేశీ రుణాల కోసం పాకిస్థాన్ ప్రయత్నాలు చేస్తోంది. కానీ, ఇప్పటివరకు వాటి నుంచి ఆశించినంత సాయం అందలేదని తెలుస్తోంది. ఇదే సమయంలో మరిన్ని రుణాలు కోసం ప్రయత్నిస్తోన్న పాక్‌కు.. విదేశీ బ్యాంకులు భారీగా అపరాధ రుసుం వేస్తున్నట్లు సమాచారం. డాలరుతో పోలిస్తే ప్రస్తుతం పాక్ రూపాయి విలువ రూ.228కి పడిపోయినట్లు అక్కడి సెంట్రల్ బ్యాంక్(ఎస్‌బీపీ) పేర్కొంది. ఎస్‌బీపీ వద్ద విదేశీ మారక నిల్వలు అట్టడుగుస్థాయికి చేరుకుంటున్న తరుణంలో విదేశీ సంస్థలు.. ఆర్థిక సాయం అందిస్తాయని పాకిస్థాన్ ఆర్థికశాఖ మంత్రి ఇషాక్ దార్ కొంతకాలంగా ఆశాభావం వ్యక్తం చేస్తూనే ఉన్నారు. అయినప్పటికీ పాక్ ఆర్థిక పరిస్థితి మాత్రం పతనం అంచుకు చేరుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని అంతర్జాతీయ నివేదికలు అంచనా వేస్తున్నాయి.

శనివారం 07-01-2023
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత ఋతువు
పుష్య మాసం

పంచాంగం

| | |
|---|---|
| తిథి | : బ. పాడ్యమి తె. 05.23 |
| నక్షత్రం | : పునర్వసు రా. 02.07 |
| వర్జ్యం | : మ. 12.51 ల 02.35 వ |




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


## గిరిపుత్రుల సమస్యలు పరిష్కరించాలి




పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మండలంలో గిరిజనుల సమస్యల పరిష్కరించాలని బోయ వాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని జీవో నెంబర్ 3 కి చట్టబద్ధత కల్పించాలని నాన్ షెడ్యూల్ గ్రామాలను షెడ్యూల్లో చేర్చాలని తాసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నావినత శుక్రవారం మండలంలో గిరిజన సమస్యలు పరిష్కరించాలని బోయ వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్చవద్దని, జీవో నెంబర్ 3 కి చట్టబద్ధత కల్పించాలని మండలంలో నాన్ షెడ్యూల్ గ్రామాలను 5షెడ్యూల్ లో చేర్చాలని మండలంలో గిరిజనుల సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని, లచ్చందొర వలసలులో సర్వే జరిపి పాస్ పుస్తకాలు ఇవ్వాలని, మండలంలో మట్టి రోడ్లు ఉన్న గిరిజన గ్రామాల్లో నిధులు కేటాయించి సిసి మరియు తారు రోడ్లు వేయాలని,చెక్ డాములు, వరహాల గడ్డ రిజర్వాయర్ కాలువలురిపేరు చేయాలని, జీడిపంటకు నష్టపరిహారం చెల్లించాలని, జగనన్న ఇల్లు బిల్లులు బకాయిలు చెల్లించాలని, ఇంటికి ఐదు లక్షల ఇవ్వాలని గిరిజన సంఘం నాయకులు పార్వతీపురం తాసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా చేస్తూ నినాదాలు చేసి తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తాహసిల్దారు గారు స్థానిక భూ సమస్యలు అసైన్డ్ కమిటీలో పరిష్కరిస్తానని మిగిలిన సమస్యలు కలెక్టర్ గారికి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు అప్పలస్వామి, హిమరకి బలరాం, జి సింహాచలం, పి రాము, మర్రి బానమ్మ, పి వాణి, లక్ష్మి గణపతి వివిధ గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

## వైద్య సేవలపై విజిలెన్స్ తనిఖీలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): శుక్రవారం విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ డా. ఎస్. బి. బాగ్చి, ఐ.పి.ఎస్., వారి ఆదేశాల మేరకు ఎస్.పి. పి.వి.రవి కుమార్, ఐ.పి.ఎస్., ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు మూడు బృందాములుగా ఏర్పడి రాజమహేంద్రవరం యూనిట్ పరిధిలోని తూర్పు గోదావరి జిల్లాలోని గోపాలపురం మండలం లోని కమ్యూనిటి హెల్త్ సెంటర్, గోపాలపురంను, కాకినాడ జిల్లాలోని పెద్దాపురం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కాండ్రకోటను మరియు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రావులపాలెం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఊబలంకలను ఆకస్మికముగా తనిఖీ చేసి సదరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు కమ్యూనిటి హెల్త్ సెంటర్ లలో రోగులకు అందించుచున్న వైద్య సదుపాయములు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, సదరు ఆరోగ్య కేంద్రములలో గల మౌలిక వసతులు, త్రాగు నీటి లభ్యత, ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత మొదలగు అంశములపై తనిఖీలు నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించబోతున్నట్లు ఎస్.పి. శ్రీ పి.వి.రవి కుమార్, ఐ.పి.ఎస్., తెలియచేశారు. ఈ తనిఖిలలో డి. ఎస్. పి శ్రీ పి ముత్యాలనాయుడు, కార్యాలయ ఇన్స్పెక్టర్లు సత్యకిషోర్, రమేష్, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, ఫారెస్ట్ రేంజ్ అధికారి వలి, జియాలజిస్ట్ లక్ష్మినారాయణ మరియు కానిస్టేబుల్స్ కిశోర్, లోవరాజు, వలీ, వీరబాబు, ఈశ్వర్ మరియు లోవకుమార్ లు పాల్గొన్నారు.

## కోళ్లు, మద్యం అక్రమ రవాణాపై ఆంక్షలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ముఖ్యంగా కోళ్ల మద్యం అక్రమ రవాణా జరకుండా రవాణా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఇందుకు రెవెన్యూ పోలీస్ అబ్కారి మరియు పశుసంవర్ధక శాఖ వారు పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని ఆర్డీవో తెలిపి ఉన్నారు ఈ సమావేశంలో డీఎస్పీ శాంతి భద్రతలు పి. మురళీకృష్ణారెడ్డి. రవాణా శాఖ అధికారి చిన్నారావు. తహసీల్దార్లు. పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్లు. అబ్కారీ పంచాయతీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇదేం ఖర్మ సమస్యల పత్రాలను ఎమ్మెల్యేకు అందజేత



అరిలోవ, (విశాఖ సమాచారమ్): ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం లో భాగంగా 9 వ వార్డు లో హనుమంతువాక నుండి ప్రశాంతి నగర్ ఏరియా వరకు ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం 700 కుటుంబాలను కలిసి వారి సమస్యలు పత్రాలను తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు కలిసి పార్టీ కార్యాలయం లోవిశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు 9వ వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జ్ బాదరు బాలరాజు, హిల్ ఏరియా ఇంచార్జి ఒమ్మి రాజు, ఈశ్వరరావు, అప్పాజీ, కర్రి వీరుబాబు చేతులమీదుగా ఎమ్మెల్యేకు అందజేశారు.

## 13 వ వార్డు లో వైయస్సార్ బీమా అందజేత



అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13వ వార్డులో వైయస్సార్ భీమా పథకం ద్వారా సచివాలయం 3 లో బమ్మిడి వెంకట్రావు, బండారు సత్తిబాబు ఇరువురు గత జూలైలో మరణించినపుడు1,00,000 రూపాయలు గాను పదివేల రూపాయలు నామిని చేతికి ఇవ్వడం జరిగింది. ఇప్పుడు మిగతా 90,000 రూపాయలు చెక్కును నామినికి వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ చేతుల మీదుగా అందించారు.

ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీలు రమణ, సురేంద్ర వాలంటీర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లి వీర్రాజు, బేతా దుర్గారావు,వెంకట రెడ్డి శ్రీను,బాబురావు,బేగం, భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆద్యంతం హృద్యంగా సాగిన కవి సమ్మేళనం



డాక్టర్ అప్పారావును సత్కరిస్తున్న డా. కూటికుప్పల. చిత్రంలో మాజీమంత్రి దాడి వీరభద్రరావు, ప్రఖ్యాత సాహితీవేత్తలు సూర్యప్రకాష్, నండూరి రామకృష్ణ తదితరులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): డా.పి . అప్పారావు . ఈ ముందే కూసిన కోయిలలు, లే మావి చివుళ్ళు, కుహూరుత శీకరాలు ! హేం బర్గర్ల సేవరీలు , రాక్ జాజ్ ల మ్రోతలు !! నేటి హేమంత తుషారాలైన నిన్నటి వాసంత సమీరాలు !! ప్రకృతి పలకరింపుల పల్లె జీవనాలు తూర్పున మన మరు మల్లెల సౌరభాలు! కాలంతో ఉరకల పరుగులు వారి పడమటి పెర్ఫ్యూమ్ ల జీవనాలతో కలగలసిన మన క్రొత్త తరపు జీవితాలు ! మారిన గొంతులు కరగిన కాలాలూ కాలమానాలూ! గడచిన వసంతాల ఉగాదుల్ని మరచి నడచిన క్రొత్త బాటల నిలచిన జనవరి ఫస్టుల్ని జరిపి! కరిగిన భాషలు మరిగిన వేషాలు నిన్నటి సంస్కృతుల రేపటి సంస్కృతుల కలగలసిన , కలగాపులగపు గొంతుల నూతన సంవత్సర కేరింతలు ఈ ముందే కూసిన కోయిలలు!

## 2025 నాటికి 1,00,000 యూనిట్ల అమ్మకాలను సాధించడం లక్ష్యంగా స్కోడా ఆటో ఇండియా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్కోడా ఆటో ఇండియా 2023లో దాని వృద్ధిని మరింత వేగవంతం చేయాలని చూస్తుంది 2023 ఎజెండాలో రెండంకెల వృద్ధి లక్ష్యంగా కొనసాగుతుంది నిరంతర ఉత్పత్తి సంబంధిత చర్యలు 2023 కోసం ప్లాన్ చేయబడ్డాయి కస్టమర్ టచ్ పాయింట్లను విస్తరించడం మరియు ఈ సంవత్సరం కొత్త నగరాల్లోకి ప్రవేశించడం

కస్టమర్ సెంట్రిసిటీ మరియు కస్టమర్ సంతృప్తిపై బలమైన దృష్టి

2025 నాటికి 1,00,000 యూనిట్ల అమ్మకాలను సాధించడం లక్ష్యం.. స్కోడా ఆటోకు సంబంధించిన మొదటి మూడు మార్కెట్లలో భారతదేశం ఒకటి స్కోడా ఆటో ఇండియా, 2022లో అతిపెద్ద సంవత్సరాన్ని కలిగి ఉన్న తర్వాత, 2023 కోసం దాని ఉద్దేశ్యాన్ని వేగవంతం చేసే గ్రోత్ ఎజెండాతో స్పష్టం చేసింది. కంపెనీ ఇప్పటికే 2021 కంటే 2022లో వార్షిక అమ్మకాలను రెట్టింపు చేసింది. 2022లో 53,721 యూనిట్ల అమ్మకాలతో, స్కోడా ఆటో ఇండియా గత ఏడాది కంటే 125% వృద్ధిని నమోదు చేసింది.

2023 కోసం, కార్ల తయారీదారు ఉత్పత్తి చర్యలు, నెట్వర్క్ విస్తరణ ప్రణాళికలు మరియు స్కోడా ఆటో ఇండియా రెండంకెల వృద్ధిని సాధించే ఎజెండాగా యాక్సిలరేటింగ్ గ్రోత్ను ప్లాన్ చేస్తుంది. కంపెనీ తన నెట్వర్క్ను భారతదేశం అంతటా విస్తరించి, భారతదేశం అంతటా కొత్త నగరాల్లోకి ప్రవేశిస్తుంది.

Petr Solc, బ్రాండ్ డైరెక్టర్, స్కోడా ఆటో ఇండియా, "2022లో 53,721 కార్లు విక్రయించబడి, భారతదేశంలో మొదటిసారిగా 50,000 అమ్మకాల మైలురాయిని దాటడం మాకు చాలా సంతోషంగా ఉంది. మేము 2021 కంటే మా అమ్మకాల వాల్యూమ్లు రెట్టింపు చేసాము మరియు మా ప్రాంతీయ మరియు జాతీయ ఉనికి కూడా పెరుగుతోంది,

## మలేరియా డెంగ్యూ వ్యాధులపై జీవీఎంసీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 80 వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం విజ్ఞాన సమితి వద్ద.దోమలనిర్మూలన,మలేరియా,డెంగ్యూ వ్యాధుల బారిన పడకుండా తీసుకునే జాగ్రత్తలపై జీవీఎంసీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఈ కార్యక్రమానికిముఖ్యఅతిధి గా పాల్గొన్న జీవీఎంసీ ఎడిషనల్ కమిషనర్ వి సన్యాసిరావు, కార్పొరేటర్ కొణతాల నీలిమ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి వసారా లో ఉన్న పాత్రల లో,మొక్కల కుండీలలో.త్రాగి పడేసిన కొబ్బరిబొండాలలో నిల్వ నీరు ఉండకూడదనీ,అలా ఉంచడం మూలంగా మలేరియా,డెంగ్యూ వ్యాధులు సోకే ప్రమాదముందని తెలియజేసారు. ప్లాస్టిక్ సంచులు నిషేధించి క్లాత్ బ్యాగులను వాడాలని ఆయన ప్రజలను కోరారు, తడి చెత్త పొడి చెత్త వేరు వేరు డబ్బాల్లో వేసి జీవీఎంసీ టాక్టర్ కి అందజేయాలని ఆయన ప్రజలు కు తెలియజేశారు,80 వ వార్డు ఇన్చార్జి కొణతాల భాస్కర్ మాట్లాడుతూ..మన ఇళ్ళు,పరిసరాల శుభ్రత మన చేతుల్లో ఉందని,అవి శుభ్రముగా ఉంచుకోవడం మూలంగా మన ఆరోగ్యాన్ని కాపాడుకోగలమని తెలియపర్చారు. పల్లపు వీధిలో ప్రజారోగ్యమే ధ్యేయంగా కోటి రుపాయిలతో నిర్మించిన ఆసుపత్రి త్వరలోనే ప్రారంభమౌతుందని వెల్లడించారు. డిహెచ్ఎంవో రజనీ మాట్లాడుతూ చెత్తల డస్ట్ బిన్లను తప్పనిసరిగా వినియోగించాలని, నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, వైసీపీ నాయకులు. బీశెట్టి కృష్ణ అప్పారావు, కాండ్రేగుల చందు, దాడి శ్రీనివాసరావు, పెంటకోట దామోదరం, శానిటేషన్ సూపర్వైజర్ రవి, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సచివాలయం అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## బౌద్ధ మేళా " కరపత్రంలను ఆవిష్కరించినఎం.పి. సత్యవతి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రతీ ఏటా కనుమ పండుగ లో నిర్వహించే " బౌద్ధ మే ళా " ఈ నెల 16 న మండలంలోని శంకరం వద్ద గల బౌద్ధ క్షేత్రం బొజ్జన్న కొండ వద్ద జరిగే " బౌద్ధ మేళా " కరపత్రంను శుక్రవారం అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతిఆవిష్కరించారు.

ఈ సందర్భముగ ఎంపీ సత్యవతి మాట్లాడుతూ బొజ్జన్న కొండ అనకాపల్లి కేంద్రముగా అతి త్వరలో ఒకఅత్యంత అద్భుత పర్యాటక బౌద్ధారామం గా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు..ఈ బౌద్ధ క్షేత్రం బొజ్జన్న కొండ వద్ద అనాది గా జనవరినెలలో వచ్చే కనుమ పండుగ నాడు గొప్ప జాతర జరుగుతుందని అలాగే ఆ రోజే విశాఖ ,అనకాపల్లి జిల్లాల లో గల బౌద్ధాభిమానులు " విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య అధ్వర్యము లో " ఉదయం నుండి మద్యాహ్నము 3 గంటల వరకు " బౌద్ధమేళా " ను ఘనముగా నిర్వహిస్తారని అన్నారు. ఈ బౌద్ధ మహా మేళా ను విజయ వంతము చేయాలని ప్రజలను కోరారు. అలాగే డాక్టర్ కె.విష్ణుమూర్తి మాట్లాడుతూ ఈ బౌద్ధ మేళా లో విదేశీ బౌద్ధ భిక్షువులుబర్మా దేశానికి చెందిన మయన్మార్ బౌద్ధ భిక్షువు వెనరబుల్ ఆయిపాల మహా థేరో,శ్రీలంక దేశ బౌద్ధ భిక్షువువెనర బుల్ భోదీ హీన్ భంతేజీ పాల్గొని బుద్ధునికి ప్రత్యేక పూజలు ప్రార్ధనలు నిర్వహించి, తదుపరిసభా ప్రాంగణంలో ధమ్మ సందేశం వినిపిస్తారని అన్నారు. కార్యక్రమంలో, విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ మాటూరి శ్రీనివాస్,గౌరవాధ్యక్షులు శ్రీ గొంది నవీన్,బౌద్ధ సంఘాల ఆర్గనైజింగ్ ప్రచార కార్యదర్శి, సిద్ధార్థ సోషల్ సర్వీసెస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులుబల్లా నాగభూష ణము,సిద్ధార్థ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వినకోట నీలేశ్ గుప్తా,సహాయ కార్య దర్శి అల్లాడ శ్రీనివాసరావు,కార్యవర్గ సభ్యులు రొబ్బి మల్లేశ్వర రావు,పట్నాల కృష్ణ మోహన్ పాల్గొన్నారు.

## బిజెపి ప్రైవేటీకరణ విధానాలకు తిప్పికొట్టిన మహారాష్ట్ర విద్యుత్ కార్మికులకు జేజేలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విద్యుత్ సంస్కరణలో భాగంగా మహారాష్ట్ర రాష్ట్రప్రభుత్వం ఆ రాష్ట్రంలో విద్యుత్ను మొత్తం ప్రైవేటీకరణకు పూనుకుంది. ఈ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మహారాష్ట్ర విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న 86వేల మంది కార్మికులు, ఇంజనీర్లు, కాంట్రాక్టు కార్మికులు జనవరి 4వ తేదీ నుండి సమ్మెలోకి దిగారు. మహారాష్ట్ర మొత్తం అంధకారం అయింది. 72 గంటల పాటు సమ్మె అనంతరం మహారాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చి విద్యుత్ ప్రైవేటీకరణ చేయమని, ప్రభుత్వరంగంలోనే కొనసాగిస్తామని ప్రకటన చేసింది. విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలను తిప్పి కొట్టిన మహారాష్ట్ర విద్యుత్ కార్మికులకు విశాఖజిల్లా సిఐటియు కమిటీ జేజేలు పలుకుతుంది.

కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం పోర్టులు, ఎయిర్పోర్టులు, రైల్వే, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, ఆయిల్ సెక్టార్, 5జి, బొగ్గు గనులు, రక్షణరంగం మొదలగు ప్రభుత్వరంగ పరిశ్రమలన్నింటినీ కార్పొరేట్ కంపెనీల్కైన అదాని, అంబానీలకు కట్టబెడుతుంది. ఈ బిజెపి ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికవర్గం ప్రతిఘటిస్తుంది. అయితే కొన్ని చోట్ల బిజెపి ప్రభుత్వం పైచేయి సాధించినా అనేక చోట్ల బిజెపి విధాలనాను కార్మికవర్గం ఓడిస్తుంది. కార్మికవర్గం ఐక్యంగా పోరాడతే విజయం తథ్యమని ఎటువంటి ప్రభుత్వమైనా తలవంచక తప్పదని మహారాష్ట్ర విద్యుత్ కార్మికుల పోరాటం రుజువు చేసింది.

ఆంధ్రప్రదేశ్లో వైఎస్ఆర్ ప్రభుత్వం విద్యుత్ ప్రైవేటీకరణ చేయాలని, రైతుల పంపుసెంట్ల కు మీటర్లు బిగించాలని ప్రయత్నిస్తున్నది. తద్వారా ఆంధ్రరాష్ట్రంలో కూడా స్మార్ట్ మీటర్లు, ప్రీపెయిడ్ మీటర్లు బిగించాలని ప్రయత్నిస్తున్నది. ఇదే కనుక జరిగితే విద్యుత్ వినియోగదారులమీద తీవ్రమైన భారలు పడతాయి. మహారాష్ట్ర విద్యుత్ కార్మికుల పోరాట స్ఫూర్తి ఆంధ్ర రాష్ట్రంలో కూడా విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కార్మిక వర్గం పోరాటం చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం.

బిజెపి ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ ప్రైవేటీకరణ వెనుకతీసుకున్న కార్మికులు, ఉద్యోగులు అప్రమత్తంగా వుండాలి. పార్లమెంట్లో ఎలక్ట్రిసిటీ "విద్యుత్ సవరణ బిల్లు 2022" పెండిరగ్లో వుంది. కనుక దేశవ్యాప్తంగా ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు, ప్రజలు ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలి. ఆంధ్రరాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం, ప్రజానీకం పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు కోరుతున్నది.

## పకడ్బంధీగా గ్రూప్ 1 పరీక్ష



విజయనగరం: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు అధికారులను ఆదేశించారు. లైజనింగ్ అధికారులు, సెంటర్ ఛీఫ్ సూపరింటెండెంట్లు, ఎపిపిఎస్సి ప్రతినిధులతో కలెక్టరేట్లో శుక్రవారం సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. పరీక్ష నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లపై చర్చించారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు పాటించాల్సిన నిబంధనలను వివరించారు. ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పరీక్షను పక్కాగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అందుకోసమే జిల్లా అధికారులను లైజనింగ్ అధికారులుగా ప్రభుత్వం నియమించిందని అన్నారు. ఈ పరీక్ష కోసం జిల్లా కేంద్రంలోనే 13 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 5,530 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్తోపాటుగా, ప్రభుత్వం ఆమోదించిన ఏదోఒక గుర్తింపు కార్డును తీసుకొని రావాలని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణ కోసం కలెక్టరేట్లో కాల్ సెంటర్ను ఏర్పాటు చేస్తున్నమని, అవసరమైనవారు 830900534, 8333813468 ఫోన్ చేయవచ్చని సూచించారు.

ఈ నెల 8న జరిగే ఈ గ్రూప్ 1 పరీక్షల కోసం కలెక్టరేట్లో కాల్ సెంటర్ను ఏర్పాటు చేస్తున్నట్లు డిఆర్ఓ తెలిపారు. ప్రతీ అభ్యర్థి ఆ రోజు ఉదయం 10 గంటలు నుంచి 12 వరకు, మధ్యాహ్నం 2 గంటలు నుంచి 4 వరకు జరిగే రెండు పేపర్లను రాయాల్సి ఉంటుందని చెప్పారు. గంట ముందుగానే అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఉదయం పరీక్షకు 9.45 గంటలు తరువాత, మధ్యాహ్నం 1.45 గంటలు తరువాత, పరీక్షా కేంద్రం లోపలికి అభ్యర్థులకు ఎట్టి పరిస్థితిలోనూ అనుమతి లేదని స్పష్టం చేశారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు లోపలికి అనుమతి లేదని తెలిపారు. ఇన్విజిలేటర్లు కూడా తమ సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను లోపలికి తీసుకువెళ్లకూడదని స్పష్టం చేశారు. కోవిడ్ను దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులకు ధర్మల్ బాడీ స్క్రీనింగ్ చేయాలని సూచించారు. త్రాగునీరు, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలవద్ద 144 సెక్షన్ విధించాలని, చుట్టుప్రక్కల జెరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు. పరీక్ష ముగిసేవరకు అభ్యర్థులను బయటకు పంపించకూడదని స్పష్టం చేశారు.

అంధులు, చేతితో రాయలేని విభిన్న ప్రతిభావంతుల కోసం, అవసరమైన వారికి స్క్రైబ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. స్క్రైబ్ల విద్యార్హత ఇంటర్ వరకు ఉండొచ్చని, వారి విద్యార్హతలను పరిశీలించాలని సూచించారు. దివ్యాంగుల వికలాంగత్వ శాతాన్ని పరిశీలించిన తరువాతే స్క్రైబ్లను అనుమతించాలని స్పష్టం చేశారు. గాయత్రి డిగ్రీ కాలేజ్, శ్రీ చైతన్య డిగ్రీ %a% పిజి కాలేజ్, ఆర్కె జూనియర్ కాలేజ్, గాయత్రి జూనియర్ కాలేజ్, ఎస్-ఎస్ఎస్ఎస్ డిగ్రీ కాలేజ్, సత్యా డిగ్రీ %a% పిజి కాలేజ్, నారాయణ జూనియర్ కాలేజ్, ఎజిఎల్ కాలేజ్, ఆర్.కె.డిగ్రీ కాలేజ్, సత్యా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, గాజులరేగ, ఎంఆర్ కాలేజ్, శ్రీనివాస జూనియర్ కాలేజ్, జెఎన్టియు గురజాడ యూనివర్సిటీ వద్ద పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆర్టిసి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిఆర్ఓ ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరీక్షల విభాగం సూపరింటెండెంట్ పివి మహేష్, ఎపిపిఎస్సి సహాయ కార్యదర్శి వి.బాబూరావు, ప్రతినిధులు ఆర్వి రమణ, యోగి, వివిధ శాఖల అధికారులు, విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆహారంపై దృష్టి సారించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పాఠశాలల్లో విద్యార్థుల ఆహారంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. వంటను ఒకరు బాధ్యతగా పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. విద్యా శాఖలో జరుగుతున్న నాడు నేడు పనులపైన, ఆహార నాణ్యతపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ సమీక్షించారు. మధ్యాహ్న భోజనం కొత్త మెనూ పక్కాగా అమలు కావాలని ఆయన ఆదేశించారు. అందుతున్న ఆహార పదార్థాల నాణ్యత, ఆహార పదార్థాల ఎక్స్పైరి డేట్ విధిగా పరిశీలించాలని ఆయన ఆదేశించారు. విద్యార్థుల ఆహారంలో కలుషితం, అనారోగ్యం సంభవిస్తే బాధ్యులుపై చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. వంటకు వినియోగించే నీరు పరిశుభ్రంగా ఉండాలని, వీధులలో తిరిగే జంతువులు వంట ప్రదేశంలో రాకుండా పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ఒక వ్యక్తి విధిగా బాధ్యత తీసుకొని పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వంట చేయడంలో అశ్రద్ధ ఉండరాదని ఆయన స్పష్టం చేశారు.

**నిధులు ఖర్చు చేయాలి.**

నాడు నేడు పనులకు ప్రభుత్వం ముందస్తుగా విడుదల చేసిన నిధుల మేరకు పనులు వేగవంతం చేసి ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. నాడు నేడు పనులలో సీతానగరం చివరి మూడు స్థానాల్లో ఉందని ఆయన తెలిపారు. సీతానగరం మండలంలో పనులకు రూ.1.32 కోట్లు ముందస్తుగా విడుదల చేసినప్పటికీ రూ.1.12 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం పట్ల ఆయన ప్రశ్నించారు. పార్వతీపురం, సాలూరు మండలాల్లో రూ.30 లక్షలు చొప్పున, భామిని మండలంలో రూ.20 లక్షలు ఖర్చు కాకుండా ఉండటాన్ని ప్రశ్నించారు. వారం రోజుల్లో పనులు 95 శాతం పూర్తి కావాలని ఆయన ఆదేశించారు. బిల్లుల అప్ లోడ్ తక్షణం జరగాలని ఆయన స్పష్టం చేశారు. బిల్లులు అప్ లోడ్ చేయక పోవడం వలన పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ లో వెనుకబాటు కనిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్క పనిపై దృష్టి సారించాలని అన్నారు. ప్రతి మండలంలో 30 నుండి 50 వరకు మాత్రమే పనులు ఉన్నాయని, సమస్యలు ఉంటే తక్షణం పరిష్కరించి త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రహారీ గోడల పనులు వెంటనే ప్రారంభించాలని ఆయన ఆదేశించారు. మరుగు దొడ్ల వద్ద శాశ్వత ప్రాతిపదికన రన్నింగ్ వాటర్ ఏర్పాటు తదితర అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పనులు పూర్తి అయ్యే వరకు కనీసం తాత్కాలిక చర్యలు చేపట్టాలని ఆయన చెప్పారు.

**బై జ్యూస్ బోధన పట్ల మార్గదర్శనం.**

విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పడాలని ఆయన పేర్కొన్నారు. రానున్న పరీక్షలకు ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులకు తగిన తర్ఫీదు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదవ తరగతి విద్యార్థుల పైనా దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు. బై జ్యూస్ బోధన పట్ల శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు తగిన సూచనలు, సలహాలు, మార్గదర్శనం వహించాలని ఆయన అన్నారు. బడి బయట ఎక్కడా పిల్లలు ఉండరాదని ఆయన తెలిపారు. జిల్లా అధికారులు ఒక్కో ఉన్నత పాఠశాలను దత్తత తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా అధికారులు, మండల విద్యా శాఖ అధికారులు తమ ఆసక్తి మేరకు దత్తత తీసుకోవాలని ఆయన అన్నారు. జిల్లాలో గల 243 ఉన్నత పాఠశాలలు ఉన్నాయని, అధికారులు శ్రద్ధ వహించాలని ఆయన పేర్కొన్నారు. ఇంగ్లీష్, లెక్కల పై దృష్టి సారించాలని ఆయన అన్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ప్రభావం ఎంతో ఉంటుందని ఆయన తెలిపారు. బహిరంగ వేదికపై విద్యార్థులు మాట్లాడే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం మెరుగు పడాలని ఆయన సూచించారు. తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులు ఇంగ్లీష్ లో మాట్లాడటం అలవాటు కావాలని ఆయన ఆదేశించారు. అన్ని సబ్జెక్టుల సిలబస్ పరిశీలించి, విద్యార్థుల నేర్చుకున్న అంశాలపై సామర్థ్యాన్ని పరీక్షించాలని ఆయన చెప్పారు.జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి. రమణ మాట్లాడుతూ రూ.22.64 కోట్లు ముందస్తుగా విడుదల జరిగిందని, రూ.20 కోట్ల బిల్లులు అప్ లోడ్ చేశామని చెప్పారు. 61 ప్రహరీ గోడలకు మంజూరు చేసామని ఆయన పేర్కొన్నారు. 17 ప్రారంభం అయ్యాయని ఆయన తెలిపారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీల బిల్లులు అక్టోబరు వరకు చెల్లింపు జరిగిందని, నవంబరు, డిసెంబరు బిల్లులు అప్ లోడ్ చేసామని చెప్పారు. మక్కువ మండలంలో నాలుగు అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి స్థలం సమస్య ఉందని మండల విద్యా శాఖ అధికారి తెలిపారు. ఈ సమావేశంలో ఉప విద్యా శాఖ అధికారులు పి.బ్రహ్మాజీ రావు, విజయ కుమారి, ఏపీఓ వై. శంకర రావు, మండల విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆదిమూలం మాతృమూర్తికి జమ్మాన నివాళి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** మార్కాపురం లోఏపీ మునిసిపల్ శాఖ మత్యులు యొక్క మాతృ మూర్తి కి నివాళులు అర్పించారు ఏ.పి.టిడ్కో ఛైర్మెన్ జమ్మాన ప్రసన్న కుమార్ పర్యటనలో భాగముగా నేడు ప్రకాశం జిల్లా మార్కాపురం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మునిసిపల్ పట్టణాభివృద్ధిశాఖా మాత్యులు మాతృమూర్తి శ్రీమతి తెరిసమ్మ మృతి అనంతరం ఏర్పాటు చేసినటువంటి సంస్మరణ కార్యక్రమములో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి శాసన సభ్యులు కరణం బలరాం సుధాకర్ బాబు, టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్.శ్రీధర్ (ఐ.ఏ.ఎస్) గార్ల తో కలిసి పాల్గొని తెరేసమ్మ చిత్ర పటానికి పూలదండ వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం ఛైర్మన్ మంత్రివర్యులు వారికి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తూ ఆ దేవుడు వారికి వారి కుటుంబ సభ్యులకు మానసిక ధైర్యం ప్రసాదించాలని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్.సి కమిషన్ ఛైర్మన్ విక్టర్ పలువురు కార్పొరేషన్ల ఛైర్మెన్లు,టిడ్కో సూపరింటెండింగ్ ఇంజనీర్స్ చిన కోటేశ్వరరావు జాన్ సైమన్ రావు పలువురు ఇతర టిడ్కో ఉన్నతాధికారులు పాల్గొనడం జరిగింది.

# వారంరోజులలో పనులు పూర్తిచేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రెవిన్యూ సంబంధించిన పెండింగు పనులన్నీ వారం రోజులలో పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తహశీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం సంయుక్త కలెక్టరు ఒ. ఆనంద్ తో కలిసి తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవిన్యూకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని వారి ఆదేశాల ప్రకారం రెవిన్యూ శాఖకు సంబంధించిన పనులు వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. ఇండ్ల స్థల పట్టాలకు ఇ-కెవైసీ పూర్తిచెయాలని, ఇంకా 1368 పట్టాలు పంపిణీచేయవలసి ఉన్నదని, వాటి పంపిణీ వెంటనే పూర్తిచేయాలన్నారు. ఇంటి స్థలాలకు భూమి అవసరమైన చోట ప్రభుత్వభూమిని గుర్తించాలని లేదా భూమార్పిడి విధానం, భూసేకరణ విధానాలలో సేకరించాలని తెలిపారు. గ్రామాలలో అసైన్డ్ భూములకు సంబంధించిన వివరాలు సేకరించాలన్నారు. ఫీల్డ్ పి.ఒ.ఎల్.ఆర్. పనులు కొన్ని మండలాలలో ప్రారంభం కాలేదని, గ్రామ రెవిన్యూ అధికారులు జమాబంది నిర్వహించి ప్రతి సర్వే నంబరులో సాగుదారుల వివరాలు సరిగ్గా ఉన్నది లేనిది పరిశీలించాలని, రికార్డులలో అవసరమైన మార్పులు చేపట్టి సరయైనరికార్డు తయారు చేయాలని తెలిపారు. రీ-సర్వే నిర్వహించిన గ్రామాలలో పట్టాల పంపిణీ పూర్తిచేయాలన్నారు. డిజిటల్ సంతకం, ఫోటో అప్లోడు పనులు వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. మ్యుటేషన్ సంబంధించి కొనుగోలు జరిగిన భూములు, చనిపోయిన వారి భూములు వారసులకు బదలాయింపపు, పంపకాలు జరిగిన వివరాలను నమోదు పూర్తిచేయాలని, అదేవిధంగా జిల్లాలో 80 గ్రామాల 22(ఎ) భూముల వివరాలు పంపించవలసి ఉన్నదని కాబట్టి ఈ పనులన్నింటిని వారం రోజులలో పూర్తిచేయాలని తెలిపారు. పనులు పురోగతిపై రోజువారి నివేదికలను సమర్పించాలని డివిజనల్ అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టరు నూరుల్ కమర్, ఆర్డిఒ హేమలత, కలెక్టరు కార్యాలయ ఇ సెక్షను సూపరింటెండెంటు శ్రీరామమూర్తి, డీ సెక్షను సూపరింటెండెంటు రవి , తహశీల్దార్లు పాల్గొన్నారు.

# జి.ఓ.నెంబర్ 1 రద్దుచేయాలి




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** తక్షణమే జీవో నెంబరు ఒకటిని రద్దు చేయాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. గురువారం సాయంత్రం పార్వతీపురం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు చందక అనిల్ కుమార్, రెడ్డి కరుణ, గొర్లి చంటి, వంగల దాలి నాయుడు, బంటు శిరీస్, రాజాన రాంబాబు, మానేపల్లి ప్రవీణ్, రాజాన బాలు, సిరిపురపు గౌరి శంకర్, తెంటు కిరణ్, చిడగల నవీన్, దినేష్, నాగరాజు తదితరులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ... ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు తడితరవి ప్రజా సమస్యల పట్ల ప్రశ్నించే హక్కులను కాలరాస్తూ ప్రజా సమస్యలపై పోరాడే హక్కులను అణచివేయాలనే దురుద్దేశంతో జీవో నెంబరు ఒకటిని విడుదల చేసిందన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుండడంతో ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు, ప్రజలు రోడ్డెక్కి ప్రభుత్వ సిగ్గు తీసే పరిస్థితి వస్తుందని భయంతో ఇటువంటి జీఓలు తీసుకొచ్చారన్నారు. జనసేన పార్టీ జీవో నెంబర్ ఒకటిని పరిగణలోకి తీసుకోవటం లేదన్నారు. తమ జనసేనాని కార్యక్రమాలను అడ్డుకునేందుకు కుట్రలో భాగంగా ఈ జీవోను తెచ్చారన్నారు. అలాగే ప్రజా సమస్యల పట్ల పోరాడుతున్న తాము రోడ్డు ఎక్కకుండా చేసేందుకు కుట్రపూరితంగా జీఓ ను తీసుకొచ్చారన్నారు.

ప్రజా సమస్యలపై, ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై ప్రశ్నించేందుకు ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు రోడ్డు ఎక్కకుండా చేయడంలో భాగంగానే బ్రిటిష్ కాలంనాటి 1861 పోలీస్ యాక్ట్ ను అమలు చేస్తూ తీసుకొచ్చిన జీవో కుట్ర పూరిత మన్నారు. జీవో నెంబర్ ఒకటిని వ్యతిరేకిస్తూ, కుప్పంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు కు జరిగిన అన్యాయంపై శాంతియుతంగా పార్వతీపురంలో తెలుగుదేశం నాయకులు చేస్తున్న నిరసన కార్యక్రమాన్ని అడ్డుకొని వారిని అరెస్టు చేసి గరుగుబిల్లి పోలీస్ స్టేషన్ కి తరలించడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. పోలీస్ రాజ్యాన్ని, ప్రభుత్వ అన్యాయాల్ని జనసేన పార్టీ సహించదని హెచ్చరించారు.

# ఆ తెగకు చెందిన వారంతా మనిషి మెదడును తింటారు



**న్యూఢిల్లీ:** నరమాంస భక్షకుల గురించి విన్నప్పుడు ఒక రకమైన భయాందోళన కలుగక మానదు. ఇలాంటి వాళ్లు చాలా అరుదుగా ఏ అడవుల్లోనో తలదాచుకుని కన్పించిన వారిపై దాడి చేసి భక్షిస్తుంటారు. చివరికి వీరంతా ఏదో ఒక భయంకరమైన రోగంతో మరణిస్తారు. ప్రస్తుతం భూమిపై నరమాంస భక్షకులు ఉన్నారో లేదో తెలియదు గానీ మనిషి మెదడు తినే ఒక తెగ మాత్రం ఉందని తాజాగా వెల్లడైంది.యూనివర్శిటీ కాలేజ్ లండన్లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూరాలజీ ప్రియాన్ యూనిట్ నుంచి జాన్ కాలింగ్ తన బృందం పాపువా న్యూ గినియాలో చేపట్టిన పరిశోధనలో మనిషి మెదడును తినే తెగ ఒకటి ఉందనే విషయం వెలుగు చూసింది. ఈ ప్రాంతంలో సుమారు 312 తెగలు నివసిస్తున్నాయి. వీరిలో ఒక తెగ విచిత్రమైన ఆచారాలకు ప్రసిద్ధి చెందినట్లు జాన్ కాలింగ్ బృందం గుర్తించింది.

సైంటిఫిక్ ఫోర్ ట్రైబ్ తెగకు చెందిన వారంతా అంత్యక్రియల సమయంలో మనిషి మెదడును తింటున్నారని పరిశోధనలో తేలింది. ఈ తెగ వారు చనిపోయిన తమ బంధువుల మెదళ్లను ఆహారంలో చేర్చుకొని తింటున్నారు. దీని వల్ల ఈ తెగ 'కురు' అనే వ్యాధికి జన్యు నిరోధక శక్తిని పెంచుకున్నారని ప్రియాన్ యూనిట్ అధ్యయనంలో వెల్లడైంది.

కురు వ్యాధి 'మ్యాడ్ కౌ' వ్యాధిని పోలి ఉంటుంది. పార్కిన్సన్స్ వ్యాధి.. చిత్తవైకల్యం వంటి 'ప్రియాన్' వ్యాధులకు కొత్త చికిత్సలను కనుగొనడంలో ఈ పరిశోధన ఉపయోగపడే అవకాశం ఉందని జాన్ కాలింగ్ బృందం అభిప్రాయ పడుతోంది. ఫోర్ తెగలో ఎవరైనా చనిపోతే అంత్యక్రియల సమయంలో మరణించిన వారి బంధువులు మాంసాన్ని తిని విందు చేసుకుంటారు.

మహిళలు మృత దేహంలోని మెదడును తింటారట. ఇది వారికి ప్రియమైన గౌరవ చిహ్నంగా పరిగణిస్తారట. పురుషులేమో మృతదేహం శరీర భాగాలు తింటారట. మృతదేహాన్ని ఖననం చేసిన.. సమాధి చేసినా కీటకాలు తింటాయని ఈ తెగ నమ్ముతుంది. చనిపోయిన వ్యక్తిని ప్రేమించిన వారు తినడం వల్ల మంచి కలుగుతుందని ఈ తెగ నమ్ముతుంది.

ఈ మేరకు ఈ గిరిజన తెగ స్త్రీలు మెదడును తీసి దానికి ఫెర్న్ వేసి వెదురులో వండుతారట. పిత్తాశయం తప్ప అన్నీ వేయించుకుని తింటారట. కానీ మనిషి మెదడులో ప్రాణాంతకమైన అణువు ఉందని.. అది తింటే మరణిస్తారనే సంగతి వీరికి తెలియదు. కాగా 1950లలో కురు వ్యాప్తి చెందిన తరువాత న్యూ గినియాలో మానవ మెదడును తినడం ప్రభుత్వం నిషేధించబడింది.

అయితే ఫోర్ తెగను పరిశోధిస్తున్న శాస్త్రవేత్తలకు మెదడు తినే అలవాట్ల ఫలితంగా ఈ తెగ వారిలో కురు.. ప్రియాన్ల వల్ల కలిగే ఇతర వ్యాధులకు జన్యు రోగనిరోధక శక్తి అభివృద్ధి చెందినట్లు గుర్తించారు. ఈ పరిశోధన ఫలితాలు అల్జీమర్స్.. పార్కిన్సన్స్ వంటి న్యూరో డిజె నెరేటివ్ వ్యాధులకు చికిత్సలు కనుగొనడంలో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# ప్రకృతి ఒడిలో... ఆరోగ్య వ్యవసాయం

**విజయనగరం:** మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ఏం చేయాలి ? ఏం తినాలి అని ఎవరినైనా అడిగితే.. పండ్లు తీసుకోవాలి.. శాఖాహారం తినాలి.. తాజా కూరగాయలు తీసుకుంటే ఇంకా మంచిది అని చెబుతారు. కానీ పెరిగిన అవసరాలు, మారిన రోజులను బట్టి పంటల సాగులో రసాయనిక ఎరువుల వినియోగం పెరిగిపోయింది. కలుషిత ఆహార పంటలు ఎక్కువైపోయాయి. మంచి ఆహారం తీసుకుందామన్నా.. దొరకని పరిస్థితులు ఏర్పడ్డాయి అనేది అందరి ఆందోళన.

కానీ ఇప్పుడు రైతుల ఆలోచన మారింది. వినియోగదారుల అభిరుచి మారింది. రసాయనిక ఎరువుల సహకారంతో పండిన పంటల కంటే సేంద్రీయ పద్ధతుల్లో పండిన పంటలనే ఆశ్రయిస్తున్నారు. కొనుగోలుదారుల అభిరుచికి తగ్గట్టుగా జిల్లాలోని రైతులు కూడా ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. దీనికి అనుగుణంగా జిల్లా అధికార యంత్రాంగం కూడా తగిన సౌకర్యాలు కల్పిస్తోంది. పండిన పంటలకు సరైన మార్కెటింగ్ సదుపాయం కూడా కల్పిస్తూ రైతులకు అండగా నిలుస్తోంది.

**ఇదీ జిల్లాలో ప్రకృతి వ్యవసాయం నేపథ్యం**

జిల్లాలో ప్రజల అవసరాలను, రైతుల కష్టాలను గుర్తించిన యంత్రాంగం 2018లో సేంద్రీయ విధానాలకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు, జిల్లా అధికారుల సహకారం ఫలితంగా తొలినాళ్లల్లో పది క్లస్టర్లలో మొదలైన సాగు ఈ రోజు 35 వేల ఎకరాలకు చేరింది. జిల్లాలోని సెర్ప్ గుర్తించిన 212 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం ఆశాజనక ఫలితాలను అందిస్తోంది. దుష్ఫలితాలు లేకపోవటం, పెట్టుబడి తక్కువ అవుతుండటంతో రైతులు కూడా ఆసక్తి కనబరుస్తున్నారని ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రబంధకుడు ఆనందరావు పేర్కొన్నారు. అన్ని రకాల నేలలకు, అన్ని రకాల పంటలకు ఈ విధానం చాలా అనుకూలమని, మిగిలిన రైతులు కూడా సేంద్రీయ విధానంలోకి రావాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. రైతులకు సహకారం అందించాలనే లక్ష్యంతో స్వచ్ఛంద సేవా సంస్థలతో కలిసి పని చేస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా 300 మందికి పైగా ప్రకృతి సేవకులు అందుబాటులో ఉన్నారని వివరించారు.

**రెండు విధానాలకూ బేధం ఏంటి...?**

త్వరగా పంట వచ్చేయాలనే ఆశతో రసాయనిక ఎరువులను దట్టిగా వినియోగించి పండించే పంటలకు, సేంద్రీయ పద్ధతుల్లో పండే పంటలకు చాలా బేధం ఉంది. ఇప్పుడున్న పద్ధతుల్లో మోతాదుకు మించి ఎరువులు, క్రిమి సంహారక మందులు వినియోగించటం వల్ల ఇటు భూమి సారంపైన, అటు మనుషులు ఆరోగ్యంపైనా ప్రభావం పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సేంద్రీయ సాగులో అనవసరమైన ఎరువులను వాడాల్సిన పని లేదు. నేల సారం దెబ్బతింటుందనే ఆందోళన అవసరం లేదు. ప్రకృతి సాగులో అనుసరించే విధానాల వల్ల నేల సారం పెరుగుతుందే కానీ తగ్గదు. సేంద్రీయ సాగులో ముందుగా దేశీయ ఆవు మూత్రంతో తయారు చేసే బీజామృతం ద్వారా విత్తన శుద్ధి చేస్తామని, తర్వాత జీవామృతం సహకారంతో విత్తు నాటుతామని ప్రకృతి వ్యవసాయం ప్రబంధకుడు ఆనందరావు వెల్లడించారు. పంట కాలంలో తెగుళ్ల సోకకుండా పుల్లటి మజ్జిగ, ఇతర ద్రావణాల కలయికతో పంచగవ్య పిచికారీ చేయవచ్ ని సూచించారు. సాధారణ పద్ధతి సాగులో కంటే సేంద్రీయ సాగులో కొంచెం శ్రమ ఎక్కువ ఉంటుందని కానీ దీర్ఘకాలిక ప్రయోజనాలు ఒనగూరుతాయని నొక్కి వక్కానిస్తున్నారు.

**సేంద్రీయంలోనే దిగుబడి ఎక్కువ**

ప్రకృతి వ్యవసాయ విభాగం అధికారులు చెబుతున్న అంకెల ప్రకారం సేంద్రీయ సాగులోనే దిగుబడి ఎక్కువగా వస్తోంది. ఇటీవల నిర్వహించిన 53 పంటకోత ప్రయోగాల్లో ఇది రుజువైందని పేర్కొన్నారు. ఖరీఫ్, రబీ సీజన్లో అవలంబించిన సీఎన్ఎఫ్ సూత్రాల ఫలితంగా ఎకరాకు 27 నుంచి 29 బస్తాల వరి దిగుబడి వచ్చిందని, రసాయనిక ఎరువులను ఉపయోగించి చేసిన సాగులో 25 బస్తాలే దిగుబడి వచ్చిందని ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రబంధకుడు ఆనందరావు స్పష్టం చేశారు. పైగా సాధారణ సాగులో ఎకరాకు 12 వేలు పెట్టుబడి అవుతుందని, సేంద్రీయ సాగులో 8 నుంచి 9 వేలు మాత్రమే అవుతుందని పేర్కొన్నారు.

**జిల్లా నుంచి తిరుమలకు ఆర్గానిక్ బెల్లం**

సేంద్రీయ పద్ధతుల్లో పండించిన చెరుకు ద్వారా తయారు చేసిన 186 టన్నుల ఆర్గానిక్ బెల్లం తిరుమల తిరుపతి దేవస్థానంకు ఏటా ఎగుమతి అవుతుందని ఆనందరావు పేర్కొన్నారు. అలాగే మరొక 11 ఆలయాలకు వివిధ అవసరాల దృష్ట్యా 24 టన్నుల ధాన్యం కూడా ఎగుమతి అవుతున్నట్లు వెల్లడించారు. దీని ద్వారా రైతులు పండించిన పంటను సకాలంలో విక్రయించి వారికి నగదు అందజేయగలుతున్నామని వివరించారు.

**అరగంటలోనే రూ.16 వేల వ్యాపారం జరిగింది..**

సేంద్రీయ పంటలను ప్రోత్సహించే క్రమంలో జిల్లా కలెక్టర్ చొరవతో రైతులు స్థానిక కలెక్టరేట్ స్పందన హాలు సమీపంలో గత సోమవారం ప్రత్యేక స్టాలు ఏర్పాటు చేశారు. అందులో పర్యావరణ హితమైన కాయగూరలు, బియ్యం, ఆయిల్ ఇతర వస్తువులను రైతులు అందుబాటులో ఉంచారు. ఆ సరకులన్నీ అరగంటలోనే అమ్ముడైపోయాయి. సుమారు రూ.16 వేల వ్యాపారం జరిగింది. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలకు, అందిస్తున్న సహకారానికి, వినియోగదారులు ప్రకృతి పంటలను ఆదరిస్తున్నారనడానికి ఇదే నిదర్శనం.

**అనుకూలమైన మార్కెటింగ్ పరిస్థితులు కల్పిస్తున్నాం**

ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా నిలుస్తోంది. సేంద్రీయ విధానంలో పండిన పంటలకు సరైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తున్నాం. ఈ-క్రాప్ నమోదు చేసుకున్న ప్రతి రైతు నుంచి పంటను విధిగా కొనుగోలు చేసే విధంగా మార్క్ ఫెడ్ సహాయంతో తగిన చర్యలు తీసుకుంటున్నాం. దానిలో భాగంగానే తిరుమలకు, ఇతర ఆలయాలకు ఇక్కడ నుంచి ఎగుమతులు చేస్తున్నాం. సేంద్రీయ విధానంలో సాగు చేసిన రైతులకు మిగిలిన వారి కంటే 10 శాతం అధికంగా మార్కెట్ ధర కల్పిస్తున్నాం. రైతు భరోసా కేంద్రానికి అనుసంధానంగా బ్లాక్లను ఏర్పాటు చేసి మార్కెటింగ్ వసతి కల్పిస్తూ రైతులకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్నాం.

**గృహ వినియోగం, మార్కెటింగ్ గురించి చైతన్యం**

ప్రతి ఒక్కరూ ఆరోగ్య, పోషకాహార భద్రతను పొందే విధంగా నాబార్డు, భారత చిరుధాన్యాల సమాఖ్య సహకారంతో ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నాం. పంట వేయక ముందు, వేసిన తర్వాత అనుసరించే విధానాలపై, గృహ వినియోగం, మార్కెటింగ్ సదుపాయాలపై అవగాహన కల్పించేందుకు కార్యాచరణ రూపొందించుకున్నాం. ప్రకృతి సేవకుల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు చైతన్య సదస్సులు నిర్వహించి, చిరుధాన్యాల వినియోగంపై, ప్రయోజనాలపై ప్రజల్లో విరివిగా అవగాహన తీసుకొచ్చేందుకు చర్యలు చేపడతాం.

**మొదట్లో నష్టాలు వచ్చాయి...**

నాకు ఐదెకరాల పొలం ఉంది. మూడెకరాల భూమిలో 35 రకాల వరి పంట వేస్తున్నాను. మిగిలిన రెండెకరాలలో వివిధ రకాల మామిడి పంట వేస్తున్నాను. సేంద్రీయ పద్ధతిలో సాగు చేయటం వల్ల మొదట రెండు సంవత్సరాలు నష్టాలు చవిచూశాను. తర్వాత నుంచి లాభాలు అందుకుంటున్నాను. ఎకరాకు 28 బ్యాగుల ధాన్యం దిగుబడి వస్తోంది. నేను పండించిన పంటలకు సొంతంగా మార్కెటింగ్ చేసుకుంటున్నాను. అధికారుల నుంచి ఇదే విధంగా ప్రోత్సాహం కొనసాగితే బ్రౌన్ రైస్ మిల్లు ఒకటి, రీసెర్చ్ సెంటర్ ఒకటి పెడదామని అనుకుంటున్నాను.

# నంద్యాల పట్టణం లో రికార్డు స్థాయిలో 8700 ఉచిత గృహప్రవేశాలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం 850 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న టిడ్కో గృహప్రవేశాలు ప్రారంభోత్సవం దిశగా నేడు నంద్యాలలో ముందస్తు ఏర్పాట్లు పరిశీలించారు ఏ.పి.టిడ్కో చైర్మెన్. జమ్మాన ప్రసన్న కుమార్ వారి కర్నూల్ జిల్లా,నంద్యాల పర్యటనలో భాగంగా రేపు చేయబోయే గృహ ప్రవేశాల ఏర్పాట్ల పరిశీలనకు నేడు టిడ్కో ఇంజనీర్ల బృందం తో కలిసి క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్ళటం జరిగింది. ముం దుగా ఎం ఎల్ ఏ శిల్ప రవికుమార్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ప్రాజెక్ట్ వివరాలు అందజేయుట జరిగింది. తదుపరి నంద్యాల మునిసిపాలిటీ పరిధిలో ఎస్.ఆర్.బిసి కాలనీలో 3904 వై.ఎస్.ఆర్ నగర్ లో 3825 అయ్యలూరి మెట్టలో 2262 గృహ సముదాయాలు మొత్తము మీద ఏపీ ద్వారా నిర్మిస్తున్న 10000 వై.యెస్.ఆర్ జగనన్న నగర్ జింత్రీ గృహసము దాయాలను టిడ్కో ఇంజనీర్లతో కలసి పరిశీలించడం జరిగింది. ఇందులో ఎస్.ఆర్.బి.సి కాలనీలో 2000 గృహాలను వై.ఎస్.ఆర్.నగర్ లో 2000 గృహాలను మొత్తము మీద 4000 గృహాల ప్రారంభోత్సవనకు సంబందించిన ఏర్పాట్లను ప్రణాళిక ప్రకారం తగు ఏర్పాట్లను ముందుగా పరిశీలించడం జరుగుతుంది.అనంతరం నిర్మాణం లో ఉన్నటువంటి పలు గృహ సముదాయాలను మంచినీటి వసతులు ఎస్ టి పి పరిశీలించిన తరువాత ప్రాజెక్ట్ త్వరితగతిన నిర్మాణం పూర్తిస్థాయిలో ఇళ్లను లబ్ధిదారులకు అందజేత అనేటటువంటి విషయాలపై విలువైనటువంటి సూచనలను సంబంధిత అధికారులకు ఇవ్వడం జరిగింది మరియు ఇండ్లతో పాటు మౌళిక సదుపాయలైన వాటర్ సప్లై, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, గ్రీనరీ ఎలెక్ట్రిఫికేషన్ మురుగు కాలువలు ఏర్పాటు చేస్తూ చక్కటి పర్యావరణములో ఇళ్ళు అందజేసే విధముగా కార్యాచరణను రూపొందించాలని అధికారులకు తెలపడమైనది. టిడ్కో హౌసింగ్ లబ్ధిదారులకు తో మాట్లాడగా నిర్మాణం మరియు సొంతఇంటి కల నెరవేరుతుంది అని సంతోషం వ్యక్తం చేసారు బ్యాంకుల ద్వారా ఋణసదుపాయం కల్పించే విషయంలో మెప్మా డిపార్ట్మెంట్ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ఆఫ్ బ్యాంక్ లింకేజ్ టిడ్కో సి.ఎల్.టి.సి అందరూ సమనవ్యయము చేసుకొంటూ లబ్దిదారులకు ఋణమంజూరులో తమ వంతు కృషి చేయాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో టిడ్కో సూపరెంటెండింగ్ ఇంజనీర్ రాజశేఖర్ మునిసిపల్ కమీషనర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాలకృష్ణ , సి.ఎల్. టి.సిలు శంకర్ , రామ సుబ్బయ్య అసిస్టెంట్ ఇంజనీర్.వెంకటేష్ నాయక్ కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు మూడు కోట్ల ఏబై లక్షలు రుణాలు పంపిణి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఏ.పి.జి.వి.బి ఋణమేళా ఏ.పి.జి.వి.బి పెద బొండపల్లి శాఖ వారి అద్వర్యం లో 62 మహిళా సంఘాలకు గాను మూడు కోట్ల యాభై ఒక లక్షా యాబది వేల రూపాయిలు 3,51,50,000/- రూణాలు అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ ఏ.పి.జి.వి.బి సోమేశ్వర రావు మాట్లాడుతూ రూణాలు తో పాటు భీమా సౌకర్యం కూడా ప్రభుత్వ మార్గాల కు అనుగుణంగా బ్యాంకు వారు సేవలు అందిస్తున్నారని తెలిపారు. పి.డి . డి.ఆర్.డి.ఏ పి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు రూణాలు తీసుకొని చిన్న చిన్న వ్యాపారాలు ద్వారా అదనపు ఆదాయం పొందాలని తెలిపారు. ఏ.పి.డి వై.సత్యం నాయుడు మాట్లాడుతూ అవసరాన్ని బట్టి అప్పు తీసుకొని జీవనోపాదులు ఏర్పాటు చేసికోవాలని తెలిపారు. ,ఏ.పి.జి.వి.బి పెద బొండపల్లి మేనేజర్ శైలజ మాట్లాడుతూ రుణాలను సక్రమంగా చెల్లించిన వారికి వడ్డీ రాయితీ వస్తుందని తెలిపారు.,ఫీల్డ్ ఆఫీసర్ శంకర రావు మాట్లాడుతూ మహిళలు ప్రతి నెలా రుణాలు చెల్లించాలని తెలిపారు.,ఏ.పి.యం పి.సురేష్ మహిళలు ఈ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సవరపు తౌడమ్మ మహిళా సంఘ సభ్యులు సీసీ లు ,వి.ఓ.ఏ లు హాజరయ్యారు

# గృహ నిర్మాణం జరగాలి



**పార్వతీపురం/సాలూరు, (విశాఖ సమాచారమ్):** సాలూరులో పట్టణ గృహ నిర్మాణాలు జరగాలని పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సాలూరు గృహ నిర్మాణ ప్రత్యేక అధికారి సి. విష్ణు చరణ్ ఆదేశించారు. సాలూరు మునిసిపాలిటీ పరిధిలో నెలిపర్తి జగనన్న గృహ నిర్మాణ కాలనీని శుక్ర వారం ప్రాజెక్టు అధికారి పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్షించారు. జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు వేగం పుంజుకోవాలని ఆయన స్పష్టం చేశారు. లబ్ధిదారులు గృహ నిర్మాణాలకు అనువుగా సామగ్రి సరఫరా చేయాలని ఆయన ఆదేశించారు. జగనన్న కాలనీలో మౌళిక సదుపాయాలు ముందుగా ఏర్పాటు చేయాలని తద్వారా నిర్మాణాలకు అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. నిర్మాణాలకు ప్రస్తుత సమయం అనుకూలమని, ఈ సమయాన్ని వృధా చేయరాదని ఆయన స్పష్టం చేశారు. లబ్ధిదారులను సమాయత్తం చేయాలని, అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. నిర్మాణాలు త్వరగా పూర్తి కావడానికి, సులభతరంగా నిర్మాణానికి గల అన్ని అవకాశాలు పరిశీలించాలని ప్రాజెక్టు అధికారి అన్నారు. ఇప్పటి వరకు బాగా వెనుకంజలో ఉందని, ఇకపై వేగవంతం చేయాల్సిందేనని ఆయన అన్నారు. ఏ ఒక్క అవకాశాన్ని వదలరాదని, అందరూ సమష్టిగా కృషి చేసి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రగతి సాధించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ హెచ్. శంకర రావు, గృహ నిర్మాణ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రసిద్ధి సంస్కృతాంధ్ర పండితులు నిడుదవోలు వేంకటరావు

నిడుదవోలు వేంకటరావు సుప్రసిద్ధ సంస్కృతాంధ్ర పండితులు. సాహిత్య విమర్శకులు, ప్రాచీన గ్రంథ పరిష్కర్త, అసాధారణ పరిశోధకులు

ఈయన విజయనగరం జిల్లాలో జనవరి 7, 1903లో ఒక పండిత కుటుంబములో విజయనగరంలోని సుంధరంపంతులు, నాగమ్మ దంపతులకు జన్మించారు. వీరి తండ్రి సుంధరంపంతులు గ్రంథాలయోద్యమ కార్యకర్తగా పేరు పొందారు . ఈ పండితుని ఇంట్లో 1900 నాటికే 300 ముద్రిత గ్రంధాలు ,1500 తాళపత్ర గ్రంథాలు ఉండేవి.వీరు విజయనగరంలోనే ప్రారంభ విద్యాభ్యాసం చేసి, అక్కడ కళాశాలలో తెలుగు, చరిత్ర అభిమాన విషయాలుగా 1920 లో బి.ఏ పట్టా పొందారు. తరువాత పై చదువులకు చదవటానికి తగిన వసతులు లేక, విజయనగరంలోని మద్రాసు ఇంపీరియల్ బ్యాంకులో గుమాస్తాగా చేరారు.

ఆయన ఉన్నత పాఠశాల, ఇంటరు చదువు విశాఖపట్నంలోనూ, బి.ఎ. విజయనగరం లోనూ పూర్తి చేసారు. 1925లో బి.ఎ. పట్టం అందుకుని ఆర్థిక పరిస్థితుల కారణంగా పై చదువుకి వెళ్లలేక, ఇంపీరియల్ బ్యాంకు (ఈనాటి స్టేట్ బ్యాంకు ) లో గుమాస్తాగా చేరారు 1926లో. 1939 వరకూ గుమాస్తాగా పని చేసారు. ఆ రోజుల్లో పిఠాపురం రాజావారు సూర్యారాయాంధ్ర నిఘంటువులో ఉద్యోగం ఇచ్చారు. 1944 నుండి 1964వరకూ మద్రాసు విశ్వవిద్యాలయంలో ఉద్యోగం. తొలుత వీరు చేసిన ఉద్యోగము ధన విషయమున చిన్నదయి పరిశోధన విషయమున చిరస్మరణీయమై, ఆంధ్ర శైవ వాఙ్మయ విచారణాత్మక బహువిధ వ్యాసరచనా వ్యాసాంగమునకు కారణమైనది. అది వీరు చేసిన సూర్యరాయాంధ్ర నిఘంటువు ఏర్పాటుకు చాలా దోహదము అయినది.

ఆ ఉద్యోగంలో ఉన్నప్పుడు తీరిక కాలంలో, అనేక పద్య గద్య రచనలు చేస్తూ భారతి మొదలగు పత్రికలలో ప్రచురిస్తుండేవారు. తండ్రి సమకూర్చి ఉంచిన తాళ పత్రాది గ్రంథాలు తనివితీరా చదివి క్రమంగా సాహిత్య పరిశోధన జిజ్ఞాసను పెంపొందించుకున్నారు. 1939 లో వీరు కాకినాడలోని సూర్యరాయాంధ్ర నిఘంటు కార్యాలయంలో పండితులుగా చేరి, నిఘంటు నిర్మాణంలో కొంత కాలం పాల్గొన్నారు. 1941 లో మద్రాసు విశ్వవిద్యాలయం నుండి బంగారు పతకం సహా, ఎం. ఎ. పట్టా పొంది, 1942 వరకు కాకినాడలోని కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగా పనిచేసారు. 1944 వీరు చెన్నై వెళ్లి అక్కడి విశ్వవిద్యాలయంలో ఐదేళ్ళు జూనియర్ లెక్చరర్ గా పనిచేసి, తరువాత 1949 నుండి సీనియర్ లెక్చరర్ గా, తరువాత క్రమంగా రీడరుగా, ఆంధ్ర శాఖాధ్యక్షులుగా 1964 వరకు పనిచేసి, భాషా సాహిత్యాలలో విశిష్ట పరిశోధనను సాగించారు. మద్రాసు విశ్వవిద్యాలయంలో పదవీ విరమణ చేసిన తరువాత ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 1966 వరకు యు. జి . సి ప్రొఫెసరుగా ఆంధ్ర మహాభారత పరిశోదిత ప్రతికి సంబంధించిన పథకంలో పనిచేసారు. 1942 లో నరసరావుపేట ఆంధ్ర సారస్వత పరిషత్తు వారు వీరికి "విద్యారత్న" గౌరవం ఇచ్చారు. 1951 లో విశ్వనాధ సత్యనారాయణ అధ్యక్షతన విజయవాడలో జరిగిన సన్మాన సభలో "పరిశోధన పరమేశ్వర " గౌరవం ఇచ్చారు. 1973 లో ఆంధ్ర విశ్వ కళా పరిషత్ వీరిని "కళా ప్రపూర్ణ " గౌరవం ఇచ్చింది. వీరి రచనలన్నింటినీ స్థూలంగా నాలుగు విధాలుగా విభజించవచ్చు. 1 : పద్య రచనలు: గాంధీ మహాత్ముని 50 వ జన్మదినోత్సవ సందర్భంలో 2-10-1919 న రచించిన పద్యాలే, ఈ పండితుని తొలి పద్య రచనలు. తరువాత పరవస్తు రంగాచార్యుల గురించి



(1921), వెంకట రమణ అనే పేరుతో రచించిన వివిధ పద్యాలను ఆ తరువాత అన్నింటిలోనూ, వీరికి కవిగా పేరు తెచ్చిన రచనలు "మించుపల్లె ", "తెలుపుపొలుగు", "ఆంధ్రనలందా" అనే మకుటంతో రాసిన కవి స్తుతులు. "పొట్టిశ్రీరామోదరణము" అనే ఉదాహరణ కావ్యం, "శ్రీరామ గీతామృతం" ఈ కోవకు చెందినవే. వార్ధక్యంలో విశ్రాంతి తీస్కొనే సందర్భంలో, రోజుకు నాలుగైదు పద్యాల చొప్పున మంగాసమేత శ్రీ వెంకటేశ్వర స్తుతి పద్యాలు రాయటమే కాక, తెలుగు దేశపు సాహిత్య రంగంలో వీరికి తెలిసిన వారిలో ప్రతి ఒకరి గురించి ఒక పద్యం చొప్పున 2500 పద్యాలు రాసారు. ఆధునికాంధ్ర సాహిత్య రచనకు ఈ పద్యాలు కొంతవరకు ఉపకరించగలవు. 2. గ్రంథ పరిష్కరణలు, పీఠికలుబీ తెలుగు ప్రాచీన గ్రంథ పరిష్కరణలో పేరు ప్రతిష్ఠలను తెలుగుదేశంలో పొందిన ముగ్గురు పండితులలో వీరు ఒకరు. తక్కిన ఇరువురుబీ మానవల్లి రామకృష్ణ కవి, వేటూరి ప్రభాకర శాస్త్రి. అసమనధారణ శక్తితో వేలకు వేలు ప్రయోగాలను, పద్యాలను గుర్తుంచుకొని కావ్య పరిష్కరనలను ఒక కళగా రూపొందించిన పరిశోధకులు వీరు. మద్రాసు ప్రభుత్వపు ప్రాచ్య లిఖిత గ్రంథాలయం ప్రక్షణ, తంజావూరు సరస్వతీ మహల్ పక్షాన తెలుగు రాత ప్రతులను ఎన్నిక్క చేసే నిపుణుల స0ఘంలో సభ్యులుగా వీరు గణనీయ కృషి చేసారు. ఆ గ్రంథాలయంలో కొన్ని గ్రంథాలను వీరు పరిష్కరించారు. వీటిలో పేర్కొనదగ్గవి : 'ఖడ్గ లక్షణ శిరోమణి', 'కట్టావరదరాజ రామాయణము' 'రాజ గోపాల విలాసము' వావిళ్ళవారు, ఆంధ్ర గ్రంథమాల, ఆంధ్ర సాహిత్య పరిషత్ మొదలగు పలువురు ప్రచురణ కర్తలు తమ గ్రంథాలలో ప్రముఖమైన కొన్నింటిని వీరిచేత పరిస్కరింప చేసి ప్రచురించారు. సివతత్వసారం, కుమార సంభవము, అన్యవాదకోలాహలము, బసవపురాణము, ఉత్తర హరివంశ ము, భాస్కర రామాయణము ఈ కోవకు చెందినవాటిలో కొన్ని. ఈ పరిశోధనకు పండితుడు పీఠికలు సంతరించిన ప్రబంధాలు ఇరవైకి పైగా ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి, శ్రీ వెంకటేశ్వర శతకము, శతక సంపుటము, పట్టాభిరామ పాండిత్యం, రావిపాటి గురుమూర్తి శాస్త్రి రచించిన వ్యాకరణము, ప్రస్నోత్తరాంధ్ర వ్యాకరణము, లఘు వ్యాకరణము, ప్రౌఢవ్యాకర్ణము మొదలైన వ్యాకరణ గ్రంథాలు వీరు సమకూర్చిన పీఠికలతో వెలువడ్డాయి. బహుజన పల్లె వారి శబ్ద రత్నాకరానికి అదనంగా 10 వేల శబ్దాలను చేర్చడమే కాక ఆ నిఘంటువుకు వీరి పీఠికను కూడా సమకూర్చారు. అది 1958 లో ముద్రితం. వీరు పీఠికలు సంతరించిన మరికొన్ని గ్రంథాలు: వీరి వీరచిత "వీరశైవ ప్రమాణ శతకాభరణము"బీ పాల్కురికి సోమనాధుని బసవోదాహరణముబీ భాస్కరలింగ శాస్త్రి కృత వీర భద్ర సముచ్చయముబీ వంగూరి సుబ్బారావు గారు వాఙ్మయ చరిత్ర, శతక కవుల చరిత్ర.

వీరు 1982 అక్టోబరు 15 తేదీన చనిపోయారు .

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

## ప్రభాస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేసిన ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షులు



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** నూతన సంవత్సరం పురస్కరించుకొని పిఠాపురం నియోజకవర్గ ప్రభాస్ ఫ్యాన్స్ వారి అధ్వర్యంలో కాకినాడ రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షులు తూరంగి బుజ్జి చేతుల మీదగా తమ అభిమాన నటుడు ప్రభాస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఠాపురం నియోజవర్గ అభిమానులు మాట్లాడుతూ తమ అభిమాన నటుడు ప్రభాస్ పై అంతులేని అభిమానం ఉందని చిత్రం విడుదలకు సందడే కాకుండా పలుమార్లు వివిధ రూపాల్లో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటామని ఇకపై కూడా నూతన సంవత్సరంలో పలు కార్యక్రమాలు చేయుటకు నిశ్చయించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీకోలు రాజశేఖర్,ఇంజూరుపు శ్రీనివాస్, గెద్దాడా నాగదుర్గ, పి. దత్త సాయి శివ, గెడ్డం నాని, రాయవరపు వినోష్ తదితరులు పాల్గొన్నారు.


# గ్రాసిమ్ ఇండస్ట్రీ అభివృద్ధిపై ప్రజల హర్షం




**బిక్కవోలు, (విశాఖ సమాచారమ్):** బిక్కవోలుమండలం బలభద్రపురం గ్రామం లో గ్రాసిమ్ ఇండస్ట్రీ పరిశ్రమ ఉన్నది, దీనికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిధి గా విచ్చేసి ప్రారంభించడం కూడా జరిగింది.. ఇక్కడ గ్రాసిం మొదలు అవ్వడం తో చుట్టూ పక్కన గ్రామాలలో యాజమాన్యం అభివృద్ధి కార్యక్రమంలు చెయ్యడం లో ముందుకు వచ్చి అనేక కార్యక్రమంలు చెయ్యడం జరిగింది.. ఫ్యాక్టరీ కి వచ్చే కార్మికులు ఎక్కువ గా ఇతర రాష్ట్రము లు నుండిరావడం తో బలభద్రపురం, బలవరం నల్లమిల్లి గ్రామాలలో ప్రజలు వ్యాపారస్థులు కు అనేక రకాలుగా లబ్ది పొందడం జరుగుతుంది.ఇళ్ళు అద్దెకు ఇవ్వడం ఫ్యాక్టరీ కార్మికులు 15,20, మంది ఒక ఇళ్ళు తీసుకొని వాళ్ళు పని అయ్యే వరకు ఉండడం తో హౌస్ ఓనర్స్ కి,10000,20000, నెల కు అద్దెలు రావడం తో పోటీ గా కొత్త గా బలభద్రపురం లో ఇంటి నిర్మాణాలు కూడా చేసి వారు కి అద్దెలు కు ఇవ్వడానికి సిద్ధం చేశారు అక్కడ వ్యాపారం చేసే వారు కి ఆదివారం వస్తే ఇక సంధడే సందడి గా వాతావరణం నెలకొనడం జరిగింది.. పని చేసే కార్మికులు కు కావాలిఅనుకున్న వస్తువులు కొనుగోలు చెయ్యడం తో గ్రామం లో షాప్ లు కూడా కాళీ లేకుండా వ్యాపారం కూడా పెరిగింది. ఇక,గ్రాసిమ్ ఫ్యాక్టరీ యాజమాన్యం తమ పరిధిలో ఉన్న రంగం పేట మండలం, నల్లమిల్లి, దొంతమూరు, వీరంపాలెం, బలభద్రపురం అనేక గ్రామాలలో అభివృద్ధి పనులు కార్యక్రమం లు చేసి ప్రజలు కు మరింత దగ్గర అయ్యారు స్థానికం గా ఉన్న వారు కి ఉద్యోగం లు ఇచ్చి నిరుద్యోగ సమస్య ను కూడా తీర్చడం, మహిళలు కు కుట్టు శిక్షణ కేంద్రం అక్కడ నేర్చుకున్న వారు కి సర్టిఫికెట్ ఇచ్చి ఉపాధి కల్పించడం మంచి నీటి ట్యాంక్ లు నిర్మాణం, మినరల్ వాటర్ ప్లాంట్ లు,, నల్లమిల్లి లో దళితులు కి కావాలి అన్న కమ్యూనిటీ హల్ మరియు బలభద్రపురం లో తూర్పు శెట్టి బలిజ సంగమ్ వారు కి రెండు కమ్యూనిటీ హల్,ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమం లు చెయ్యడం తో పాటు ప్రభుత్వ కలెక్టర్ మాధవి లత, వారి పిలుపు మేరకు 23మంది టీబీ పేసెంట్ లు ను దత్తత తీసుకొని వారి కి పూర్తి గా తగ్గే వరుకు పౌష్టిక ఆహారం అందించడం, ఇలాంటి సామజిక సేవలు ద్వారా ఎన్నో మంచి కార్యక్రమం లుచేస్తున్నందుకు అందరూ గ్రాసిమ్ ఇండస్ట్రీ వారు కి కృతజ్ఞతలు తెలియచేస్తున్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యంఅంటే, వారు సొంత లాభాలు, ప్రయోజనం లు కోసం ఎలా సంపాదించుకోవాలి అనే వారు ని చూసాం కానీ గ్రాసిమ్ ఇండస్ట్రీ వారు ప్రజలు కు మంచి చెయ్యాలి అని ఉద్దేశ్యం తో సుమారు ఇప్పటి వరకు 6కోట్ల రూపాయలు తో ప్రజలు కు మోళిక సదుపాయం లు కల్పించడం పై, రంగం పేట బిక్కవోలు మండలం ప్రజలు గ్రాసిమ్ యాజమాన్యం వారు కి ధన్యవాదములు. తెలుపుతున్నారు. ఇటువంటి ఫ్యాక్టరీ లు బలభద్రపురం గ్రామం లో ఉండడం ప్రజలుకి పేదవారు కి మహిళా లు కు ఉపాధి కల్పించడం పై బలభద్రపురం రంగపేట, బాలవరం నల్లమిల్లి, సింగంపల్లి, వీరంపాలెం, దొంతమూరు గ్రామాల ప్రజలు ఆనందము వ్యక్తం చేస్తున్నారు.



# రాత్రి భోజనం చేసిన తర్వాత.. ఈ పనులు చేస్తే ప్రశాంతంగా నిద్రపడుతుంది..!



మన ఆరోగ్యంలో నిద్ర చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. రాత్రిపూట సరిగ్గా నిద్రలేకపోతే.. మన శరీరం అలసిపోతుంది, ఆ తర్వాతి రోజు పగలంతా పరధ్యానంలో గడుపుతాం, ఏ పని సరిగ్గా చేయలేం. సరైన నిద్రలేకపోవడం వల్ల శరీరం పనితీరు దెబ్బతింటుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతి మనిషికి రాత్రిపూట 7 నుంచి 8 గంటల ప్రశాంతమైననిద్ర అవసరం. నిద్ర సరిగా ఉంటేనే శరీరం విశ్రాంతి పొంది.. తిరిగి శక్తిని పుంజుకుంటుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రోజంతా టీ, కాఫీ తాగే వారు, ఆల్కహాల్, స్మోకింగ్ అలవాటున్న వ్యక్తులు, రాత్రి పూట హెవీగా తినే వ్యక్తులు హాయిగా నిద్ర పోలేకపోతున్నారు. రాత్రిపూట భోజనం చేసిన తర్వాత కొన్ని పనులు చేస్తే.. ప్రశాంతంగా నిద్రపోవచ్చని చెబుతున్నారు. వెల్‌నెస్ కోచ్, ఆయుర్వేద డాక్టర్ వరలక్ష్మి.. తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో నిద్రను ప్రోత్సహించే, జీర్ణక్రియను మెరుగుపరిచే కొన్ని అలవాట్ల గురించి షేర్ చేశారు. రోజూ వాటిని పాటిస్తే జీర్ణక్రియ సమస్యలు, నిద్రలేమికి దూరంగా ఉండవచ్చని అన్నారు.

**చేతులు శుభ్రం చేసుకోండి..** తిన్న తర్వాత నీళ్లతో చేతులు శుభ్రం చేసుకోవడం భారతదేశంలో ఎప్పటి నుంచో ఉన్న ఆచారం. కానీ ఇప్పుడు టిష్యూ పేపర్ జనరేషన్‌లో, తిన్న తర్వాత చేతులు నీటితో శుభ్రం చేసుకోకుండా.. టిష్యూతో క్లీన్ చేసుకుంటున్నారు. తిన్న తర్వాత, చేతులు నీటితో శుభ్రం చేసుకుంటే ఆరోగ్యానికి మంచిదని డాక్టర్ వరలక్ష్మి అన్నారు. మురికి చేతులు ఇన్ఫెక్షన్, కడుపు నొప్పికి దారి తీస్తాయి. కడుపు నొప్పి కారణంగా నిద్ర దెబ్బతినే అవకాశం ఉంది.

**చేతులు కళ్లపై పెట్టుకోండి..** ఆయుర్వేదంలో తేజోమయ/అగ్ని మూలకమైన రాత్రి భోజనం తర్వాత చల్లని చేతులతో కళ్లను తాకాలని డాక్టర్ వరలక్ష్మి సూచించారు. ఇలా చేయడం వల్ల నిద్రలేమి సమస్య దూరం అవుతుంది. అలాగే కళ్ల రిలాక్స్ అయ్యేందుకు ఇది సహాయపడుతుంది.

**నోరు శుభ్రం చేసుకోండి..** మనం భోజనం చేసిన తర్వాత.. ఆహారంలోని చిన్న పదార్థాలు పళ్ల సందుల్లో ఇరుక్కుంటాయి. ఇవి ఎక్కువసేపుల అలానే ఉంటే.. దంత క్షయం, హాలిటోసిస్‌కు దారితీస్తుంది. రాత్రి భోజనం చేసిన తర్వాత బ్రష్ చేయాలని సుచిస్తున్నారు. ఒకవేళ కుదరకపోతే.. గోరువెచ్చని నీటిలో నోరు పుక్కిలించాలని సిఫార్సు చేశారు. నోటి ఆరోగ్యం, మన పేగులతో సహా, అనేక భాగాలను ప్రభావితం చేస్తుంది. కాబట్టి దానిని శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం.

**సోంపు తినండి..** సోంపు తినడం వల్ల నోటి దుర్వాసన దూరం అవ్వడంతోపాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. సోంపు గింజలలో అనెథోల్, ఫెంచోన్, ఎస్ట్రాగోల్ ఉంటాయి. ఇవి యాంటిస్పాస్మోడిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీగా పనిచేస్తాయి. భోజనం చేసిన తర్వాత సోంపు గింజలు తింటే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రాత్రిపూట భోజనం చేసిన తర్వాత సోంపు తినమని నిపుణులు చెబుతున్నారు. భోజనం తర్వాత సోంపు నమిలితే.. జీర్ణ రసాలు బాగా ఉత్పత్తి అవుతాయి.

**కొంతసేపు నడవండి..** చాలామందికి.. భోజనం చేసిన వెంటనే పడుకోవడం, కూర్చుని టీవీ/ఫోన్ చూసే అలవాటు ఉంటుంది. ఇవి, అరోగ్యానికి మంచిది కాదని నిపుణులు అంటున్నారు. రాత్రి పూట భోజనం చేసిన తర్వాత కొంతసేపు నడవాలని సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల మెటబాలిజం పెరగడంతో పాటు, ఆహారం జీర్ణమయ్యే ప్రక్రియ కూడా వేగవంతమవుతుంది. భోజనం తర్వాత 100 అడుగులు నెమ్మదిగా నడవాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. ఈ అలవాటు నిద్రను కూడా ప్రోత్సహిస్తుంది.

**ఎడమవైపుకు తిరిగి నిద్రపోండి..** ఎడమవైపు పడుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. తిన్న తర్వతా.. ఎడమవైపు తిరిగి నిద్రపోతే.. జీర్ణక్రియ వేగంగా జరుగుతుంది.

**మూడు గంటల గ్యాప్ ఇవ్వండి..** ఆయుర్వేదం ప్రకారం, రాత్రిపూట తేలికపాటి పోషకాహారం తీసుకోవాలి. రాత్రి నిద్రపోయే మూడు గంటల ముందు భోజనం పూర్తి చేయాలని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. ఈ గ్యాప్‌లో ఆహారం పూర్తిగా జీర్ణం అవుతుంది. శరీరానికి తగిన పోషకాలు లభిస్తాయి. ఈ నియమాలు పాటించకపోతే.. మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

**ఈ జాగ్రత్తలు తీసుకోండి..**

రోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, నిద్రలేవడం చేస్తుండాలి. ఇలా చేస్తుండడం వల్ల హ్యాపీగా నిద్ర పోవచ్చు.

నిద్రకు ముందు కాఫీ, టీలు తాగకూడదు. ఇలా చేయడం వల్ల నిద్రభంగం కలగొచ్చు.

నిద్రపోయే ముందు ప్రశాంతమైన వాతావరణాన్ని క్రియేట్ చేసుకోండి.

కొంతమంది నిద్రపట్టడం లేదని ఆల్కహాల్ తీసుకుంటుంటారు. ఇలా చేయడం వల్ల అన్ని మరిచిపోయి నిద్రపోవచ్చని భావిస్తారు. కానీ, ఇలా చేయడం వల్ల సమస్య ఎక్కువ అవుతుందని తగ్గదు.

నిద్రపోయే ముందు ముఖ్యంగా త్వరగా జీర్ణం కానీ ఆహార పదార్థాలను తీసుకోకూడదు. దీనివల్ల జీర్ణ వ్యవస్థలో ఇబ్బందులు ఎదురవుతాయి. జీర్ణ సమస్యలు వస్తే రాత్రి మేల్కోవాల్సి వస్తుంది.

పగటిపూట ఎక్కువసేపు నిద్రపోవద్దు.

# వీటిని తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది.



మన గుండె ఆరోగ్యాన్ని కాపాడుకుని, గుండె జబ్బుల్ని కాపాడుకునేందుకు రెగ్యులర్ చెకప్స్ అవసరం. వీటితో పాటు కొన్ని నియామాలు కూడా పాటించాలి. రెగ్యులర్ వర్కౌట్, ఆల్కహాల్, పొగతాగడం వంటి వాటిని దూరం చేయడం వల్ల గుండె హెల్దీగా ఉంటుంది. వీటితో పాటు కొన్ని ఫుడ్స్ గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.

**పాలకూర..** ఆకుకూరలు ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిని తినడం వల్ల జీర్ణ క్రియ మెరుగ్గా మారుతుంది. మెగ్నీషియం ఎక్కువగా ఉండడం వల్ల హార్ట్ బీట్ సరిగ్గా ఉండేందుకు సాయడతుంది. మెగ్నీషియం ఎక్కువగా ఉన్న ఫుడ్స్‌లో పాలకూర ఒకటి. వీటిని రెగ్యులర్‌గా తినడం చాలా మంచిది. వీటిని పాలకూర పప్పు, కూర, పాలక్ పన్నీర్, సలాడ్, ఆమ్లెట్, పరాఠాలో వేసుకుని తినొచ్చు.

**చియా, అవిసె గింజలు..** చియా సీడ్స్, అవిసెలు రెండు కూడా సూపర్‌ఫుడ్స్ అని చెప్పొచ్చు. మొక్కల అధారిత ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలకి మెయిన్ సోర్స్. ఆల్ఫా లినోలెనిక్ యాసిడ్. చియా సీడ్స్ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ట్రై గ్లిజరైడ్స్, ఎల్‌డిఎల్, కొలెస్ట్రాల్ తగ్గుతాయి. ఈ గింజల్లోని ఒమేగా 3, థ్రాంబోసిస్, అరిథ్మియా వంటివి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. వీటిని సలాడ్స్‌లో వేసి తీసుకోవచ్చు. లేదా పొడిలా చేసి అన్నం, ఇడ్లీ, దోశల్లో తినొచ్చు. ఈ పొడులను కూరలు, రసం, సాంబార్‌లో కూడా వాడొచ్చు. ఇలా ఏదో రూపంలో అయినా రోజూ తీసుకోవడం మంచిది.

**చేపలు..** ఫిష్‌లో ఒమేగా 3 ఫ్యాట్ యాసిడ్స్, ప్రొటీన్స్‌కి గొప్ప మూలం. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. వీటిని తినడం చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. రోజూ 100 గ్రాముల లోపు చేపలు తింటే చాలా మంచిది సాల్మన్, మాకేరెల్, ట్రౌట్, సార్డినెన్స్ తింటే మంచివి. నదుల్లో దొరికే తాజా చేపలు తినడం చాలా మంచిది.

**పప్పులు..** మన ఇళ్ళల్లో పప్పులు ముఖ్యమైన ఫుడ్. దాదాపు అన్ని ఇళ్లల్లో పప్పులు రెగ్యులర్‌గా వండుతుంటారు. పాలకూర పప్పు, పప్పు చారు, సాంబారు, టమాట పప్పు, ఇలా అనేక రకాలుగా చేసుకుని తింటారు. రుచికి మాత్రమే కాదు. వీటిని తినడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. మన దగ్గర ఎన్నో రకాల పప్పులు అందుబాటులో ఉన్నాయి. వీటిని తినడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ చాలా వరకూ తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రోటీన్, యాంటీ ఆక్సిడెంట్స్, పాలీఫెనాల్స్‌తో నిండిన పప్పుని మీ ఆహారంలో చేర్చుకోవాల్సిన సూపర్ ఫుడ్స్. చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది కాబట్టి, దీంతో గుండె ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది.

**నారింజ పండ్లు..** నారింజ పండ్లలో కొలెస్ట్రాల్‌కి వ్యతిరేకంగా పోరాడ్నే ఫైబర్ పెక్టిన్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో పొటాషియం కూడా రక్తపోటుని అదుపులో ఉంచుతుంది. అందుకే రెగ్యులర్‌గా నారింజ పండ్లు తినాలి. ఓ పరిశోధన ప్రకారం తాజా నారింజ పండు రసం రక్త నాళాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ కారణంగా హార్ట్ హెల్త్ మెరుగుపడుతుంది.

**ఇవి మరువొద్దు...** రోజురోజుకి హార్ట్ ఫెయిల్యూర్స్‌తో బాధపడుతున్నారు. సడెన్ కార్డియాక్ అరెస్ట్ అనేది గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు ఎదురవుతుంది.

మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే సోడియం, కొలెస్ట్రాల్ ఫుడ్స్‌ని ముందుగా తగ్గించాలి. విటమిన్లు, ఖనిజాల్, గుడ్ ఫ్యాట్స్ ఉన్న ఫుడ్స్ తినాలి. పోషకాలతో నిండి ఉన్న సూపర్ ఫుడ్స్ మీ గుండె ఆరోగ్యాన్ని కాపాడి గుండె సమ్యల నుండి మనల్ని దూరం చేస్తాయి.

అయితే గుండె ఆరోగ్యానికి మంచివి కదా ఎక్కువగా తినొద్దు. వీటిని తీసుకునే ముందు డాక్టర్‌ని సంప్రదించి ఎంత తినాలో తెలుసుకుని తినడం మంచిది.

# ఉదయాన్నే నీటిని తాగితే జీర్ణ సమస్యలు దూరం



ఉదయాన్నే నిద్రలేచే వారు మిగతావారి కంటే మంచి హెల్దీ లైఫ్‌ని లీడ్ చేస్తున్నారు. అయితే, ఉదయాన్నే లేవడం మాత్రమే సరిపోదు. మీరు మొదటగా తాగే డ్రింక్స్ కూడా మీ హెల్త్‌పై ఎఫెక్ట్ చూపుతుంది.ఇవి మనల్ని రోజంతా యాక్టివ్‌గా ఉండేలా చేస్తాయి. గొప్ప విషయం ఏంటంటే ఇవన్నీ కూడా నేచురల్ డ్రింక్స్. వీటిలో ఎలాంటి ఆర్టీఫిషయల్ ఐటెమ్ ఉండదు.

**నీరు..** నీరు ఆరోగ్యానికి చాలా మంచిదని తెలుసు. ఉదయాన్నే లేవగానే, ఒకటి, రెండు గ్లాసుల నీరు తాగండి. ఇవి గోరువెచ్చగా ఉంటే మరింత మంచిది. జీర్ణ సమస్యలు, అనేక సమస్యలకు ఈ నీరు పరిష్కారం చూపిస్తుంది. కాబట్టి ఉదయాన్నే నీరు తాగడం చాలా మంచిది. దీంతో బౌల్ మూవ్‌మెంట్స్ సరిగ్గా ఉంటాయి. మలబద్ధకంతో బాధపడేవారికి ఇది మంచి రెమిడీలా పనిచేస్తుంది.

**నిమ్మ, తేనె..** ఉదయాన్నే గోరు వెచ్చని నీటిలో నిమ్మరసం, తేనె వేసుకుని తాగడం వల్ల కూడా మంచి లాభాలు ఉంటాయి. ఇది మీ నరాలను శాంత పరుస్తుంది. నిద్రలో మనం నీరు లేకుండా డీహైడ్రేట్ అయిపోతుంది. ఈ నీరు తాగడం వల్ల హైడ్రేషన్ అందుతుంది. అదే విధంగా నిమ్మ, తేనె మీ జీర్ణక్రియను మెరుగ్గా మారుస్తుంది. ఉదయాన్నే ఇవి తాగడం వల్ల శరీరంలోని కొవ్వు తగ్గి బరువు తగ్గడానికి హెల్ప్ అవుతుంది. ఇదీ మంచి డీటాక్స్ డ్రింక్‌లా పని చేస్తుంది. దీంతో పాటు స్కిన్ కూడా అందంగా మెరుస్తుంది.

**దాల్చిన చెక్క టీ..** దాల్చిన చెక్కని మనం మసాలా దినుసుల్లో విరివిగా వాడతాం. దీనిని తాగడం వల్ల ఇందులోని ప్రత్యేక గుణాలు రక్తంలోని బ్లడ్ షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తాయి. అదే విధంగా, స్కిన్ మెరిసేలా చేస్తాయి. యాంటీ ఆక్సిడెంట్స్ ప్రాపర్టీస్ ఎక్కువగా ఉన్న దాల్చిన క్యాన్సర్ కారకాలకు కూడా వ్యతిరేకంగా పని చేస్తుంది. వీటితో పాటు బాడీలోని చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

**మెంతి, జీలకర్ర నీరు..** జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో జీలకర్ర, మెంతులు చాలా బాగా పనిచేస్తాయి. ఇందుకోసం ముందుగా మెంతులు, జీలకర్రని రాత్రంతా నానబెట్టాలి. వీటిని ఉదయాన్నే తాగాలి. వీటిని తాగడం వల్ల మెటబాలిజం పెరిగి డైజేషన్ ఈజీగా మారుతుంది. వీటిని తాగడం వల్ల శరీరంలోని ఎక్స్‌ట్రా కొవ్వు కూడా కరుగుతుంది.

**రాగి జావ..** రాగి జావ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఐరన్, ప్రొటీన్స్ ఎక్కువగా ఉన్న ఈ రాగి మాల్ట్ మీ బాడీకి చాలా బలాన్ని ఇస్తుంది. ఇందు లోని విటమిన్స్, మినరల్స్ మీ కండ రాలు, ఎముకలని బలంగా చేస్తుంది. ఫైబర్ మీ డైజేషన్ సిస్టమ్‌ని హెల్దీగా మారుస్తుంది. ఇది 100 శాతం గ్లూటెన్ ఫ్రీ. దీనిని మీరు ఉదయాన్నే తాగొచ్చు.

**కొబ్బరి నీరు..** కొబ్బరి నీరు నిజానికి చాలా మంచిది. రోజులో ఉదయాన్నే ఈ నీరు తాగడం మంచిదని చాలా మంది చెబుతారు. ఇప్పటికీ చాలా మంది హీరోయిన్స్ తాము తమ డైట్‌లో కొబ్బరి నీరు ఉంటుందని చెబుతున్నార. ఉదయాన్నే దీనిని తాగడం వల్ల ఎనర్జీ వస్తుంది. మన దగ్గర కొబ్బరి నీరు ఈజీగా దొరుకుతుంది. అయితే, కేవలం కొబ్బరి నీరు రెగ్యులర్‌గా తాగి బోర్ కొడుతుంటే అందులో నిమ్మరసం కలపొచ్చు.

వీటితో పాటు తులసి రసం, పుదీనా టీ, అల్లం టీ ఇలా నేచురల్ డ్రింక్స్ వేటినైనా తాగొచ్చు. అయితే, తాగే ముందు అవి శరీరానికి సరిపోతాయో లేదో ఓ సారి మీ డాక్టర్‌ని కనక్కుని తాగడం మంచిది. ఎందుకంటే డయాబెటిస్ ఉన్నవారు కొబ్బరి నీరు తాగడం వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయని చెబుతారు. కాబట్టి ముందుగా మీ డాక్టర్‌ని కలిసి సలహా తీసుకున్నాక తాగడం మంచిదని గుర్తుపెట్టుకోండి.

# మీ శరీరం ఫిట్‌గా మరియు ఆరోగ్యంగా ఉండాలా?

చక్కటి సమతుల్య జీవనశైలి ఆరోగ్యకరమైన మరియు సంతోషకరమైన జీవితానికి కీలకం. మీ రోజువారీ జీవితంలో ఆరోగ్యకరమైన అలవాట్లను చేర్చడం ద్వారా మీరు సమతుల్య జీవనశైలిని గడపవచ్చు. తరచుగా, అధిక పనిభారం మరియు ఇతర ఒత్తిడి కారణంగా, పురుషులు తమ ఆహారాన్ని నిర్లక్ష్యం చేస్తారు మరియు జంక్ లేదా ఫాస్ట్ ఫుడ్ తీసుకోవడం ప్రారంభిస్తారు. కాబట్టి, కొత్త సంవత్సరంలో ఆరోగ్యంగా మరియు సంతోషంగా ఉండటానికి పురుషులు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లకు మారాలి. దీని ప్రకారం, మీరు వెంటనే ఆరోగ్య పరంగా భారీ వ్యత్యాసాన్ని చూడవచ్చు.

జీవితంలో సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలంటే శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడం చాలా ముఖ్యం. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం, ముఖ్యంగా 40వ వయస్సులో, చాలా మంది పురుషులు మరియు మహిళలు వయస్సు పెరిగే కొద్దీ వారి ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం మానేస్తారు. మీరు ఈ వ్యక్తులలో ఒకరైతే, మీరు అనేక వ్యాధులను ఆహ్వానిస్తున్నారని ముందుగా తెలుసుకోండి.ఈ వయస్సులో, పురుషులు అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, రక్తంలో చక్కెర వంటి అనేక వ్యాధులకు గురవుతారు. ఈ వ్యాధులు తగ్గాలంటే పురుషులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి.


అనారోగ్యకరమైన ఆహారాలు తినడం మరియు మంచి అలవాట్లు పాటించకపోవడం వల్ల ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావాలు ఉంటాయి. కాబట్టి, ఈ ఆర్టికల్‌లో పురుషులు ఫిట్‌గా మరియు ఆరోగ్యకరమైన శరీరాన్ని పొందడానికి అనుసరించాల్సిన కొన్ని సాధారణ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను మీరు కనుగొంటారు.

ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తినండి పురుషులు తమ ఆహారంలో ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని చేర్చుకోవాలని సలహా ఇస్తారు. ఇలాంటి ఆహారాన్ని తీసుకోవడం ద్వారా మలబద్ధకం, అజీర్ణం నుంచి ఉపశమనం పొందవచ్చు. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలలో వాల్‌నట్స్, బ్రోకలీ, మొలకలు మొదలైనవి ఉన్నాయి. ఇవి పురుషులకు చాలా అవసరం.

మంచి కొవ్వులు పురుషులకు అవసరం 40 ఏళ్ల తర్వాత పురుషులు తమ ఆహారంలో మంచి కొవ్వులను చేర్చుకోవాలి. గింజలు, అవకాడో వంటి ఆహారాలలో మంచి కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే కొలెస్ట్రాల్ వంటి వ్యాధులకు దూరంగా ఉండవచ్చు.

తృణధాన్యాలు తినండి తృణధాన్యాలు ఫైబర్ మరియు వివిధ అవసరమైన పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల స్థూలకాయం, మలబద్ధకం, అధిక రక్తపోటు వంటి సమస్యలకు దూరంగా ఉంటారు. మీరు తృణధాన్యాల రూపంలో ఓట్స్, రెడ్ రైస్ మరియు ఓట్ మీల్ తినవచ్చు.

ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తినండి పురుషులు ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కండరాల పెరుగుదలకు సహాయపడుతుంది. మీరు ప్రొటీన్-రిచ్ డైట్‌లో పాలు, టోఫు, మాంసం, గుడ్లు మరియు చికెన్‌ని చేర్చవచ్చు.



నానబెట్టిన పప్పుతో రోజు ప్రారంభించండి రోజంతా సజావుగా మరియు సరైన పనితీరును నిర్ధారించడానికి మన శరీరానికి ఉదయం శక్తి అవసరం. వేడి కాఫీతో మీ రోజును ప్రారంభించే అలవాటు మీకు ఉంటే, దాన్ని మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. నానబెట్టిన గింజలు మరియు బాదం, ఎండుద్రాక్ష, వాల్‌నట్‌లు మరియు పెకాన్‌లు వంటి ఎండిన పండ్లలో కాల్షియం, ప్రొటీన్, జింక్ మరియు ఐరన్ పుష్కలంగా ఉన్నాయి. కందిపప్పును రాత్రంతా నానబెట్టి ఉదయం తినండి. వాటిని నానబెట్టి తీసుకోవడం వల్ల మంచి శోషణకు సహాయపడుతుంది. మరియు శరీరానికి ఉదయం పోషణ మోతాదు వస్తుంది.

భోజనం కోసం సలాడ్లు బర్గర్లు మరియు పిజ్జా ఆర్డర్ చేయడం ఖచ్చితంగా ఉత్సాహం కలిగిస్తుంది, కానీ అవి ఆరోగ్యంగా లేవు. మీ శరీరం మంచి ఆరోగ్యానికి ఆరోగ్యకరమైన మొత్తంలో ఆకుకూరలు అవసరం. వేయించిన ఆహారాన్ని తినడానికి బదులుగా, చికెన్, గుడ్డు లేదా ఫిష్ సలాడ్ వంటి సలాడ్లను తినండి. ఇది ప్రొటీన్‌ను కలిగి ఉండటమే కాకుండా బచ్చలికూర మరియు బ్రోకలీ వంటి ఆకుపచ్చ కూరగాయల యొక్క అదనపు ప్రయోజనాలను కలిగి ఉంది, ఇవి చాలా పోషకమైనవి. మీరు ఎంచుకున్న కూరగాయలు లేదా మాంసాలకు అనుగుణంగా మీ మధ్యాహ్న భోజనాన్ని మార్చుకోండి. ఈ అద్భుతమైన ఆహారం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

రోజంతా డిటాక్స్ డ్రింక్ తాగండి డిటాక్స్ డ్రింక్స్ జీవితానికి కొత్త అమృతం. అవి అద్భుతమైన రుచి మరియు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. నిమ్మకాయలు, నారింజ, యాపిల్స్ మరియు దోసకాయలను కొన్ని ముక్కలుగా కట్ చేసి గాజు పాత్రలో ఉంచండి. బాటిల్‌ను మీతో తీసుకెళ్లండి మరియు రోజంతా ఈ ఆరోగ్యకరమైన నీటిని సిప్ చేస్తూ ఉండండి. ఆ నీటి మిశ్రమానికి కొన్ని పుదీనా లేదా తులసి ఆకులను జోడించండి. ఈ పానీయం శరీరం నుండి విషాన్ని తొలగించడానికి, బరువును నిర్వహించడానికి మరియు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది.

మధ్యాహ్నం స్నాక్‌గా పండ్లు అల్పాహారం అంటే మనందరికీ ఇష్టమే. కానీ మనం కొన్ని పండ్లను తినడం ద్వారా చిరుతిండిని ఆరోగ్యకరంగా మార్చుకోవచ్చు. యాపిల్స్, జామపండ్లు, అవకాడోలు లేదా ఫ్రూట్ సలాడ్‌లు కూడా మధ్యాహ్నం స్నాక్‌గా బాగా పని చేస్తాయి. అవి మిమ్మల్ని నిండుగా మరియు ఆరోగ్యంగా ఉంచుతాయి. మరీ ముఖ్యంగా, అవి మీకు భయంకరమైన ఫ్రెంచ్ ఫ్రైస్ మరియు సమోసాల కోరికను ఆపుతాయి.

స్మూతీస్ తాగండి ఎరేటెడ్ వాటర్, ప్యాక్ చేసిన పానీయాలు మరియు పండ్ల రసాలను పూర్తిగా నివారించండి. తాజా ఆకుపచ్చ కూరగాయలు మరియు పండ్లతో ఆరోగ్యకరమైన గ్లాస్ స్మూతీని మీరే చేసుకోండి. మీ శరీరం రిఫ్రెష్‌గా మరియు శక్తిని పొందుతుంది. అలాగే, స్మూతీస్ ఒక గొప్ప అల్పాహారం ప్రత్యామ్నాయం. మీరు సమయం కోసం నొక్కినప్పటికీ, మీరు అరటిపండు, గుమ్మడికాయ, దోసకాయ, అవకాడో మరియు మీరు ఇష్టపడే ఏదైనా పండు లేదా కూరగాయలను స్మూతీస్‌లో జోడించవచ్చు. కాబట్టి, అల్పాహారం మానేయడానికి బదులుగా, మీ అల్పాహారంలో స్మూతీని చేర్చుకోండి.

రాత్రిపూట మితమైన ఆహారం ప్రాసెస్ చేసిన ఆహారాలలో చక్కెర మరియు ఉప్పు ఎక్కువగా ఉన్నందున వాటిని నివారించేందుకు ప్రయత్నించండి. మీరు రాత్రిపూట ఖిచ్డీ, పప్పు పులుసు మరియు సాలీడ్ కూరగాయలు మరియు చికెన్‌తో సాదా రోటీలు వంటి తేలికపాటి భోజనం చేయడం ప్రారంభించవచ్చు. ఈ ఆహారాలు ప్రొటీన్ మరియు ఫైబర్ యొక్క మంచి మూలాధారాలు, కానీ కడుపుని తేలికగా మరియు సులభంగా ఉడికించాలి.

మూలికల టీ హెర్బల్ టీ శరీరానికి గొప్ప ఉద్దీపన. చాలా కెఫిన్ మీ నిద్ర షెడ్యూల్‌కు భంగం కలిగించవచ్చు మరియు ఇతర దుష్ప్రభావాలకు కారణమవుతుంది. అదే సమయంలో, టీ ఉపయోగకరంగా ఉంటుంది మరియు ఆరోగ్యకరమైన ఎంపికలతో పాటు మనం త్రాగినప్పుడు, అది ఆరోగ్యంగా ఉంటుంది. అల్లం టీ, చమోమిలే టీ, పెప్పర్‌మింట్ టీ మరియు లెమన్‌గ్రాస్ టీ కొన్ని గొప్ప పానీయాలు. వారు రోగనిరోధక శక్తిని పెంచడానికి, ఒత్తిడిని తగ్గించడానికి, నిద్రకు సహాయపడటానికి మరియు మరెన్నో సహాయం చేస్తారు.

# చిట్టిగురువులు కార్యక్రమం దేశం లోనే ప్రత్యేకం



**విజయనగరం:** నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా మార్చడానికి పిల్లలే పెద్దలకు పాఠాలు చెప్పే చిట్టి గురువులు కార్యక్రమం దేశం లోనే ప్రత్యేకతను సంతరించుకుందని ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి పేర్కొన్నారు. ఏడాది క్రితం ప్రారంభించి పరీక్షలు నిర్వహించుకొని కొత్తగా 87 వేల మంది అక్షరాస్యులుగా తీర్చిదిద్దిన సందర్భంగా చిట్టిగురువులు విజయోత్సవ కార్యక్రమాన్ని కలెక్టరేట్ ఆడిటోరియం లో శుక్రవారం నిర్వహించారు. ఈ ముఖ్య అతిధి గా ఉప సభాపతి హాజరైనారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి అధ్యక్షత వహించగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, శాసన మండలి సభ్యులు డా. సురేష్ బాబు, పాకలపాటి రఘు వర్మ, ఇందుకూరి రఘురాజు, శాసన సభ్యులు కంబాల జోగులు, వయోజన విద్య శాఖ సంచాలకులు సూర్యనారాయణ, డి.డి కోట్ల సుగుణాకర రావు హాజరైనారు. ఈ సందర్భంగా చిట్టి గురువులు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజా ప్రతినిధులకు మండల బృందాలకు, ప్రత్యేకాధికారులకు , సర్పంచ్ లకు చిట్టి గురువులకు ఘనంగా సన్మానించి మేమెంటోలను , సర్టిఫికేట్లను అందజేసారు. అంతకు ముందు ముఖ్య అతిధి ఉపసభాపతి కోలగట్ల మాట్లాడుతూ చదువు ప్రాధాన్యతను గుర్తించి చదువులేని వయోజనులకు చిట్టి గురువులతో చదువు చెప్పించడం గొప్ప ఆలోచన అని కొనియాడారు. చదువు తోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గుర్తించి విద్య కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. పని లో కాకుండా పిల్లలు బడి లో ఉండాలని, ప్రతి పేద వాడు చదువుకోవాలని అమ్మ వొడి, జగనన్న గోరు ముద్ద , వై.ఎస్.ఆర్ కంటి వెలుగు వంటి పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. పిల్లవాడు ఇష్టంగా బడికి వెళ్ళాలని, శ్రద్ధగా చదువుకోవాలనే ఉద్దేశ్యం తో నాడు-నేడు ద్వారా పాఠశాలలను అన్ని వసతులను ఉండేలా అభివృద్ధి చేసారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చురుకుగా పని చేయడమే కాకుండా అధికార యంత్రాంగాన్ని పని చేయించడం వలన ఈ కార్యక్రమం ఇంతటి విజయవంతం అయ్యిందని కలెక్టర్ ను అభినందించారు. అధికారుల కృషి కి ప్రజా ప్రతినిధుల సహకారం తోడైతే మంచి ఫలితాలను సాధించగలమని నిరూపితమైందని ఉద్ఘాటించారు. ఇలాంటి సామజిక కార్యక్రమాలకు తానూ సైతం ముందుంటానని తెలిపారు.

సభాధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ సూర్య కుమారి మాట్లాడుతూ మనస్పూర్తిగా పని చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు అనడానికి ఇదే ఒక ఉదాహరణ గా పెర్కొనవచ్చని అన్నారు. జిల్లా అక్షరాస్యత ప్రస్తుతం 94 శాతానికి చేరిందని, ఇది ఇక్కడితో ఆగిపోకూడదని, ఈ కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. గుర్ల, నెల్లిమర్ల మండలాలు శత శాతం సాధించాయని, మిగిలిన మండలాలు కూడా ఆ దిశగా నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడం వెనుక ప్రజా ప్రతినిధుల సహకారమే ముఖ్యమైనదని అన్నారు. ధన, వస్తు రూపేణా అనేక మంది సహకారాన్ని అందించారని, వారందరికీ పేరు పేరున ధన్యవాదాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులను చిన్నారులను భుజం తట్టి ప్రోత్సహించారని, ఈ ప్రోత్సాహం ఇలాగె కొనసాగితే శత శాతం త్వరలో సాధించగలమనే నమ్మకం కలుగుతుందన్నారు.

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టినపుడు అనేక సందేహాలు ఉండేవని, కానీ 94 శాతం అక్షరాస్యతను సాధించి అంచనాలను తిరగ రాసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను ఆప కుండా కొనసాగించాలని, జిల్లా పరిషత్ నుండి విద్యా కార్యక్రమాలకు నిధుల సహ కారం అందిస్తామని అన్నారు. 27 మండ లాల్లో సంపూర్ణ అక్షరాస్యత సాధించేలా కార్యాచరణ ప్రణాళికను తయారు చేయాలనీ కలెక్టర్ కు సూచించారు.

ఈ సందర్భంగా చదువు గొప్పతనం, ప్రాధాన్యతను తెలిపేలా ఆలపించిన గీతాలు, చిన్నారులు చేసిన నృత్యాలు అలరించడమే కాకుండా ఆలోచింపజేసాయి. అన్ని మండలాలకు చెందినా చిట్టి గురువులను కార్యక్రమం లో సన్మానించారు.






అనకాపల్లి మెయిన్ రోడ్ నూతనంగా నెలకొల్పిన లూయిస్ ఫిలిప్స్ వస్త్ర సముదాయాన్ని ప్రారంభం చేసిన గౌరవ అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ డాక్టర్ విష్ణుమూర్తి దంపతులు **అనకాపల్లి, (విశాఖ సమాచారమ్)**

## పీవీ చలపతిరావు మృతి బీజేపీ పార్టీకి తీరని లోటు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బీజేపీ సీనియర్ నాయకులు పీవీ చలపతిరావు మృతి పార్టీకి తీరని లోటని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి,ఏపీ రాష్ట్ర బిజెపి ఇంచార్జ్ మురళీధరన్ అన్నారు. శుక్రవారం నగరానికి వచ్చిన మంత్రి ,ముందుగాఇటీవల దివంగతులైన బిజెపి సీనియర్ నాయకులు పివి చలపతిరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీవి చలపతిరావు కుమారుడు, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్సీ పివియన్ మాధవ్ వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సంతాపం తెలియజేసారు.ఈ సందర్భంగా మురళీదరన్ మాట్లాడుతూ స్వర్గీయ పీవీ చలపతిరావు వాజ్ పాయ్,అద్వానీలవంటి సీనియర్ నాయకుల సమకూలీనునిగా మెలిగి, పార్టీ అభివృద్ధికి చేసిన విశేష కృషిని కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహించిన పీవి చలపతిరావు లేరనే వార్తను ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు.అలాగే ఆయన చేసిన సేవలు ప్రజలు గుండెలలో చిరస్థాయిగా నిలిచి పోతాయని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ పివియన్ మాధవ్ కు ధైర్యం చెప్పారు.మాధవ్ తండ్రి పీవీ చలపతిరావు ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పార్టీ కేడరుకు మురళీధరన్ పిలుపునిచ్చారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షలు నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 8వ తేదీన నగరంలో జరగనున్న ఎపీపీఎస్సీ గ్రూప్-1 సివిల్ సర్వీసెస్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరీక్షల నియమ నిబంధనలు క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలన్నారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. నగరంలో 42 కేంద్రాలలో నిర్వహించే పరీక్షలకు 16,935 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్, లైజనింగ్ అధికారు లు వారికి కేటాయించిన విధులను నిబద్ధతతో నిర్వహించాలన్నారు. పరీక్షల ప్రారంభానికి ముందు, ముగిసిన తరువాత చేయవలసిన పనులలో ఎటువం టి లోపం రాకూడదన్నారు. ప్రశ్నాపత్రాలు చేరవేత మొ దలుకొని పరీక్ష పూర్తయ్యాక బండిల్స్ ను ఎపీపీఎస్సీ అధికారులకు చేరవేసే వరకు నిబంధనలను అనుసరించి పనిచేయాలని లైజనింగ్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్ లకు ఆయన సూచించారు. పరీక్షలకు సెల్ ఫోన్లు, గాడ్జెట్స్, బ్లూటూత్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదన్నారు. బస్సు కాంప్లెక్సు, రైల్వే స్టేషన్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష నిర్వహించబడు రోజున విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరం, మాస్కులు, శానిటైజర్లు ఏర్పాటు చేయాలని , త్రాగు నీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉంచా లని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రతీ ఒక్కరూ కోవిడ్ నిబంధనను తప్పక పాటించాలన్నారు. పూర్తి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ పరీక్షకు ఎలాంటి లోపాలు తలెత్తకుండా పారదర్శకంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో ఎపీపీఎస్సీ డిప్యూటీ సెక్రటరీ ప్రసూన, ఎపీపీఎస్సీ సెక్షన్ అధికారులు సురేష్ బాబు, ఆరోగ్య రాణి, బాస్కర్ రావు, ఆర్డీఓ లు హుస్సేన్ సాహెబ్, బాస్కర్ రెడ్డి, ఎస్.డి.సి. రంగయ్య, , లైజ నింగ్ ఆఫీసర్లుగా నియమించిన జిల్లా అధికారులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్ళ తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలు వద్దు సాంప్రదాయ క్రీడలు ప్రోత్సహించండి




**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** సాంప్రదాయ పండుగలు నేపథ్యంలో డివిజన్లో రెవెన్యూ పోలీస్ పశుసంవర్ధక శాఖ ఎక్సైజ్ మరియు స్వచ్ఛంద సంస్థలతో కాకినాడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించిన కాకినాడ ఆర్డిఓ బివి రమణ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి పండుగ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఏ విధమైన కోడిపందాలు నిర్వహించరాదని అందుకు సంబంధించి ఏమైనా బరులు ఏర్పాటు చేస్తే వాటిని గుర్తించి తొలగించాలని ఈ విషయంలో రెవెన్యూ పోలీస్ మరియు పంచాయతీపశు సంవర్ధక శాఖలు సమన్వయంతో పనిచేసి హైకోర్టు ఉత్తర్వులు పక్కాగా అమలు జరిగేలా చూడాలని ఆదేశించారు క్షేత్ర స్థాయిలో వాలంటీర్ల సహకారం తీసుకోవాలని అదేవిధంగా ఏ విధమైన అసాంఘిక జూ ద క్రీడలు జరగకుండా పర్యవేక్షించాలని పాండిచ్చేరి సరిహద్దు ప్రాంతమైన యానాం నుండి అక్రమ మద్యం రవాణా కాకుండా నిరోధించాలని పూర్తిస్థాయి నిగ పెట్టాలని ఆబ్కారీ శాఖ ను ఆదేశించారు డీఎస్పీ శాంతి భద్రతలు మురళి కృష్ణారెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయ పండుగల వేళ అసాంఘిక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించ మని ఈ విషయంలో సంప్రదాయ పండుగలు అయిన రంగవల్లులు క్రికెట్. ఎడ్ల పందాలు లాంటి సంప్రదాయ పండుగలు నిర్వహించుకోవాలని సూచించారు.

## లోకాయుక్త అంశాలపై నివేదికలు రూపొందించండి

**విజయనగరం:** జిల్లాలోని వివిధ శాఖల్లో తలెత్తిన సమస్యలపై నమోదైన లోకాయుక్త కేసులకు సంబంధించి నిర్ణీత కాలంలో పూర్తి వివరాలతో కూడిన నివేదికలు తయారు చేసుకోవాలని వివిధ శాఖల అధికారులకు జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు సూచించారు. జిల్లాలో నమోదైన లోకాయుక్త కేసుల తాజా పరిస్థితిపై వివిధ విభాగాల అధికారులతో ఆయన గురువారం తన ఛాంబర్లో సమావేశమయ్యారు. కేసుల పూర్వాపరాలు, తాజా స్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇరు వర్గాలకు ఇబ్బందులు లేకుండా పారదర్శకమైన జాబితాలను తయారు చేసుకొని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆయా విభాగాల పరిధిలో నమోదైన కేసులపై సంబంధిత విభాగాధిపతులపై సంప్రదించి పూర్తి వివరాలు సమర్పించాలని పేర్కొన్నారు. సమావేశంలో కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## సీఎం జగన్ దృఢ సంకల్ప శక్తి ద్వారానే వ్యవస్థను పునర్ నిర్మించగలం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కోటపాడు మండలం మేడిచర్ల గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకొని సంక్షేమ పథకాలు అమలుపై ఆరా తీశారు. ప్రజల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాలు భాగంగా 17.50లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వై.యస్.ఆర్ విలేజ్ క్లినిక్ ప్రారంభించారు అలాగే21.00 లక్షలు రూపాయలతో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రం మంత్రి ప్రారంభించారు

గ్రామంలో 80 లక్షల రూపాయలతో జల్ జీవన్ మిషన్ ద్వారా 300 ఇంటి కులాయిలు ఏర్పాటు,అదనపు నీటి అవసరాల నిమిత్తం 40 వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ ఏర్పాటు, మరో 10 వేల లీటర్ ల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థల సేకరణకు ప్రతిపాదనలు. గ్రామంలో 19 జగనన్న గృహాలు మంజూరు. శిధిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాల ఆధునీకరణ చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డ్రైనేజీ, సి సి, రోడ్ల ఆధునీకరణ పనులకు నిధులమంజూరు.అంగన్వాడి కేంద్రాల పరిశిలన పిల్లలకి అందిస్తున్న పౌష్టికాహారం పై ఆరా తీశారు. పెంచిన పింఛనుపై ప్రజల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల జడ్పిటిసి అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ ఎంపీడీవో శచిదేవి, మండల స్థాయి నాయకులు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మలేరియా అధికారి దొర అనకాపల్లి జిల్లా మెడికల్ ఆఫీసర్ హేమంత్ ఆధ్వర్యంలో ఎన్ వి బిడి సి పి లో భాగంగా ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బివి సత్యవతి చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ సత్యవతమ్మ మాట్లాడుతూ దోమ కాటువల్ల వచ్చే వ్యాధులు మన ఇంటి పరిసరాలలో దోమలు వ్యాపించకుండా ఉండేందుకు తీసుకోవలసిన చర్యలు ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే,గా ప్రజలందరూ పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవలసిందిగా పిలుపునివ్వడం జరిగినది . ఈ కార్యక్రమంలో డాక్టర్ విష్ణుమూర్తి డాక్టర్ మహేష్ , సబ్ యూనిట్ అధికారులు,మరియు హెల్త్ సిబ్బంది , సాయి కూల్వంత్ కళాశాల విద్యార్థి, విద్యార్థునులు తదితరులు పాల్గొన్నారు


## గడప గడపకి మన ప్రభుత్వంలో అక్కరమాని



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 13వ వార్డులో ఎర్ని దుర్గా నగర్, ఆరిలోవ కాలనీలో స్థానిక కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో గడప గడపకి మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరై ప్రతిగడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. జగనన్న ఇస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్క పేదవాడి కళ్ళలో చిరునవ్వు చూడ్డానికి ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని అమ్మ ఒడి విద్యా దీవెన, వసతి దీవెన, లాంటి ఎన్నో పథకాల ద్వారా చదువుకున్న పిల్లలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ప్రజలందరూ కూడా జగనన్న పరిపాలనలో ఆనందంగా ఉన్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488